# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 20, ఏప్రిల్ 2026 16 పేజీలు






2వ పేజీలో...

# రేవంత్‌రెడ్డి పోవాలే కేసీఆర్ రావాలే



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

రేవంత్ రెడ్డి పోవాలి... కెసిఆర్ రావాలి అని తెలంగాణ ప్రజలందరూ కోరుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో అదే జరుగుతుందని రాష్ట్ర మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి సున్నా అని తెలిపారు. ఆదివారం రాత్రి ఖమ్మంలోని మమత ఆసుపత్రి ఆవరణంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 60వ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి సున్నా

భూముల ఆక్రమణ ,కమిషన్ల దండుకోవడమే మంత్రుల లక్ష్యం

పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

కేసీఆర్‌ను మరో సారి సీఎం చేయడమే నా జీవిత లక్ష్యం

అందుకు ఎన్ని మెట్టైనా దిగి పని చేస్తా

తన జీవితమంతా కేసిఆర్ టిఆర్ఎస్ పార్టీ కోసమే...

రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే.....

కార్యకర్తలు కష్టపడి పని చేయాలి . అందుకు పార్టీ అండగా ఉంటుంది.,.

కాంగ్రెస్ నేతలను అసెంబ్లీ గేటు తాకకుండా ఉండే లక్ష్యంతో పని చేస్తా

తన జన్మదిన వేడుకల్లో ప్రసంగించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

వేలాదిమందిగా హాజరైన నాయకులు, కార్యకర్తలు



భీమా శ్రీధర్ ఆధ్వర్యంలో పువ్వాడ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

8వ పేజీలో...

# సంబురంగా పువ్వాడ జన్మదిన వేడుకలు

భీమా ఆధ్వర్యంలో అన్నదానం...

నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది

మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భీమా శ్రీధర్

కొత్తగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు
















# రేవంత్ రెడ్డి పోవాలే కేసీఆర్ రావాలే













## మొదటి పేజీ తరువాయి..

ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను వంచిందని,ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాకు వరప్రదాయిని, 6.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో కేసీఆర్ నిర్మించిన సీతారామ ప్రాజెక్టును రేవంత్ రెడ్డి పక్కన పడేశారని, దీనివలన ఆంధ్రకు నీళ్లను తరలించే కుట్ర జరుగుతుందన్నారు..రేవంత్ రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రి నా లేక ఆంధ్రప్రదేశ్ కు ప్రయోజనం కలిగించే వారా అనేది ప్రజలు తెలుసుకోవాలన్నారు.ఢిల్లీలో కేంద్ర మంత్రి ఇంట్లో ఉదయం పూట టిఫిన్ చేసే రేవంత్ రెడ్డి ఏ పార్టీ ప్రతినిధి అని హరీష్ రావు ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకలా, రాష్ట్రంలో మరోలా, పక్క రాష్ట్రం వారితో మరోలా వ్యవహరించే రేవంత్ రెడ్డిని తీరు ఏమిటో తెలంగాణ ప్రజలు తెలుసుకుంటున్నారని హరీష్ రావు వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఒకలా, పొంగులేటి మరోలా మాట్లాడారని,అసలు విషయాలను తాము ప్రజల ముందు ఉంచితే అసెంబ్లీ నుండి తమను సస్పెండ్ చేశారని హరీష్ రావు వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు మల్లు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలు ఏరోజైనా ఖమ్మం జిల్లా అభివృద్ధిపై ఒకే టేబుల్ మీద కూర్చొని మాట్లాడిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. ఒక మంత్రి కమిషన్ల కోసం పనిచేస్తున్నాడని, మరో మంత్రి భూములు ఆక్రమించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాడని, మరో మంత్రి కమిషన్లు దండుకుంటున్నాడని హరీష్ రావు విమర్శించారు. అంతేగాని ఖమ్మం జిల్లా ప్రయోజనాల గురించి గానీ, ఖమ్మం జిల్లా ప్రజల కోసం కానీ ఏనాడు ఆలోచించడం లేదన్నారు,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని కనీసం రైతులు పండించిన వడ్లను, మొక్కజొన్నలను కొనే పరిస్థితి లేదని హరీష్ రావు దుయ్యబట్టారు.కళ్యాణ లక్ష్మి గతి లేదని, షాదీ ముబారక్ నిధులు లేవని, ఆసరా పింఛన్ల పెంపు లేదని, తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ సబ్ ప్లాను నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. కులాల వారీగా కమిషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించడం జరుగుతున్నప్పటికీ వాటిలో ఏ ఒక్క రూపాయి ఖర్చు చేయడం లేదన్నారు. ఖమ్మంలో వెలుగుమట్లలో 800 ఇండ్లను కూల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 300 మందికే పట్టాలి ఇచ్చిందని వారిలో అత్యధిక మంది కాంగ్రెస్ కార్తలే కార్యకర్తలే ఉన్నారన్నారు. మిగిలిన 500 మందికి ఎందుకు పట్టాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదికి పది సీట్లు బిఆర్ఎస్ గెలుచుకునేలా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు.

### కెసిఆర్ ను సీఎం చేయడమే నా జీవిత లక్ష్యం : మాజీ మంత్రి పువ్వాడ

కెసిఆర్ ను సీఎం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తల పని చేయాలని అందుకు తాను ఎన్ని మెట్లైన దిగుతానని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మం లోని మమత ఆసుపత్రి ఆవరణంలో జరిగిన పువ్వాడ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో ఏ కాంగ్రెస్ నాయకుడు అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను అసెంబ్లీ గేటు తాకనీనని శపధం చేశాడో రానున్న ఎన్నికల్లో అతనిని అసెంబ్లీ గేటు తాకనీయకుండా చేయడమే తన లక్ష్యంగా పనిచేస్తానని పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కోవడానికి సిద్ధమేనని తెలిపారు.ఈ ఏడాది తన ఆరోగ్యం సరిగా లేకపోయేసరికి భగవంతుడిని ఒకే ఒక్క కోరిక కోరుకున్నానని 2028 ఎన్నికల్లో కేసీఆర్ ను సీఎం చేసేందుకు తనకు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నానని అది నెరవేరిందన్నారు. పూర్తి ఆరోగ్యవంతుడిగా ఉన్నారని మిగిలిన జీవితం అంతా కెసిఆర్ కోసం టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసమే పని చేస్తానని పువ్వాడ జై స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నాయకులు అందరితో ఎలాంటి శేష బీజలు లేకుండా అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్దాం అన్నారు. ఆత్మీయ సమ్మేళన సమావేశాలను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేద్దామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు చేసింది ఏమీ లేదన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ఒక్క అభివృద్ధి పథకం తీసుకురాలేకపోయారని విమర్శించారు.ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును నిర్మించిందని దానిని ఈ రోజున పక్కకు పడేశారని దుయ్యబట్టారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు చేసిన వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని అందు కార్యకర్తలు కష్టించి పని చేయాలని, కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని తట్టి లేపే లక్ష్యంతో నాయకులు పనిచేయాలన్నారు. 2018 నుండి 2023 వరకు కేసీఆర్ ఖమ్మం జిల్లా అభివృద్ధికి అనేక నిధులు కేటాయించారని తెలిపారు. ఖమ్మంలో జరిగిన అభివృద్ధి తో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు.ఖమ్మంలో రహదారుల నిర్మాణం, మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, మున్నేరుపై తీగల వంతెన, మున్నేరుకు కరకట్ట నిర్మాణం లాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వాన్నిదన్నారు. గతంలో జరిగిన ఎన్నికలలో ఆశించిన సీట్లు రాకున్నప్పటికీ ఖమ్మం జిల్లా పై కేసీఆర్ కు ప్రత్యేక అభిమానం ఉండేదని వెల్లడించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నది ఖమ్మం ప్రజలే నని అన్నారు. 2009లో తెలంగాణను ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తీసుకున్న కాంగ్రెస్ వలన కొన్ని వందల మంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని, వారి ఆత్మబలిదానాల సాక్ష్యమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అని అన్నారు. ఎవరి మోచేతి నీళ్ల తాగాల్సిన అవసరం కేసీఆర్ కు లేదని, కేసీఆర్ సహకారంతో వేలకోట్లు సంపాదించినవారు ఈరోజు కేసీఆర్ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. బి ఆర్ఎస్ ప్లీనరీకి కోటి రూపాయలు విరాళం ఇచ్చానని ప్రకటించిన నాయకుడు ఆ తర్వాత ఎన్ని కోట్లు సంపాదించాడో తెలుసుకోవాలన్నారు. 2014లో తనపై ఓడిపోయిన తుమ్మల నాగేశ్వరరావును కెసిఆర్ కు ఉన్న అనుబంధంతో పిలిచి మంత్రి పదవి ఇస్తే పార్టీ అధికారంలో నుండి వెళ్ళగానే తిరిగి ఇతర పార్టీలోకి వెళ్లాడని విమర్శించారు. ప్రతి కార్యకర్త కెసిఆర్ ను సీఎం చేసే లక్ష్యంతో పని చేయాలని పువ్వాడ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ సభలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తదితరులు ప్రసంగించారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యేలు మచ్చ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కురాకుల నాగభూషణం, బొమ్మెర రామ్మూర్తి, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి ఏప్రిల్19 ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని ఓసిటీ కాలనీలో నిర్వహించిన"క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఏడవ విడతలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని కాలనీవాసులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల చరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు శుభ్రత పరిశుభ్రత,వైద్య ఆరోగ్యం,ఆరైవ్ ఆలైవ్ పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఓ సిటీ లో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నిర్మూలన, పచ్చదనంపై అవగాహన కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని



కొనసాగించాలని కోరారు.వ్యవసాయంలో కాకుండా పెరటి తోట కూరగాయల పెంపకం లో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, స్వచ్ఛమైన కూరగాయల ను ప్రోత్సహించాలని సూచించారు.ఈ సందర్భంగా పచ్చదనం, ప్లాస్టిక్ నిర్మూలనపై ఓసిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం కాలనీ వాసులకు బట్ట సంచులను పంపిణీ చేశారు.ఓ సిటిని ఆదర్శ, ఆరోగ్యవంతమైన కాలనీగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరి కృషి తప్పనిసరి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బజ్జూరి వేణు గోపాల్, ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మారెడ్డి, డిపిఆర్ఓ ప్రేమలత, శానిటరీ ఇన్స్పెక్టర్ భూమయ్య, మున్సిపల్ సిబ్బంది,కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాంపురం ఆర్ అండ్ బీ రోడ్డుకు మోక్షం ఎప్పుడో....!

**బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 19.**

బయ్యారం మండలంలో శోక్ల తండ నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం వరకు బీటీ రోడ్డు నిర్మాణం మొదలుపెట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ పూర్తి కావడంతో బాటసారిలు,వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి వాహనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికార పార్టీ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.రోడ్డు మరమ్మత్తులు చేయని యెడల రోడ్డుకు అడ్డంగా జేసిబితో కందకు తవ్వి నిరసన వ్యక్తం చేస్తామని వెంకట్రాంపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ఆర్ అండ్ బి ఏఈ అనిల్ ను వివరణ కోరగా సదరు కాంట్రాక్టర్ స్పందించడం లేదన్నారు.ప్రజలు మాత్రం ఇబ్బందులకు గురవుతున్నట్లు మా దృష్టికీ వచ్చిందని తెలిపారు.

# రెక్కల కష్టం.. అడుగడుగునా దోపిడీనే ...?

**మొక్కజొన్న రైతులపై కమిషన్ల దందా...?**

**గందరగోళంగా వ్యవసాయశాఖ, సొసైటీల పనితీరు..?**

**దొడ్డిదారిలో గన్నీ సంచులు తరలుతున్నట్లు ఆరోపణలు.**

**.లారీలు కేటాయింపుల్లో అధికారులు ఇష్టారాజ్యం...!**

**అదేంటని అడిగితే రైతులే తెచ్చుకోవాలట...**

**రైతులు ఆందోళన చేసినా పట్టించుకోరు,..**

*కొణిజర్ల ఏప్రిల్ 19ప్రభాత వార్త :*

ప్రజా ప్రభుత్వంలోనూ..రైతన్న పండించిన రెక్కల కష్టంపై అడుగడుగునా, దోపిడీ జరుగుతున్నా.. అడ్డుకోవాల్సిన వ్యవసాయ శాఖ, సొసైటీల అధికారు గందరగోళం సృష్టించి మామూళ్ళ పర్వానికి తెరాలేపి,దొడ్డి దారిలో దళారీలకు కొమ్ము కాస్తూ..కమిషన్ల దందాతో రైతన్నను నిలువున దోచుకొని కాసులు పోగేసుకున్న కొణిజర్ల మండల వ్యవసాయ శాఖ,అనుబంధ సొసైటీలో కొందరు అధికారుల అవినీతి బాగోతంపై రైతులు ముక్త కంఠంతో విమర్శిస్తున్నా.. ఉన్నతాధికారులు చోద్యం చూస్తూ షరా మాములే అన్నట్లు వ్యవహరించడం గమనార్హం.. ఈ సజన్లో మొక్కజొన్న రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చి, పంట చేతికొచ్చినా ప్రభుత్వానికి అమ్ముకుందామంటే రైతన్నకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదన్నట్లుంది. మక్క పంట కల్లాల్లో ఎండినా కాటాలు వేయాలంటే గన్నీ బస్తాలు దొరకని దుస్థితి. మరోపక్క ఇదే బస్తాలు మాత్రం దొడ్డిదారుల్లో దళారులకు తరులుతున్నాయనేది రైతుల బహిరంగ విమర్శ చేస్తున్నారు. అదీ కాక వ్యవసాయ శాఖలో కొందరు అధికారులు, నాయకుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తూ దళారీలు కొన్న మొక్కజొన్న పంటను..రైతులకంటే ముందుగానే సొసైటీ కొనుగోలు కేంద్రాల ద్వారా లారీల్లో తరలించి దర్జాగా సొమ్ము చేసుంటూ ఉన్నా.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడున్నట్లో అర్థం కాని స్థితి.మరో ప్రక్క అదో ఇదో తిప్పలు పడి రైతులే బస్తాలు కొనుక్కొని సొంతంగా కాటాలు వేసుకున్నా లారీలు దొరకని దుస్థితి దాపరించింది.అటు అధికారులు మాత్రం ఉన్న లారీలు మిల్లర్ల దగ్గర అన్లోడ్ కాలేదు.. వస్తే పంపుతాం.. లేదంటే మీరే తెచ్చుకోండని రైతులకు తేల్చి చెప్పడంతో అయోమయంలో పడవలసిన దుస్థితి ఏర్పడింది. కాగా ఇట్టి లారీలు కూడా కొందరు నాయకులు అండదండలకు అధికారులు తలొగ్గి వారు చెప్పిన వారికే లారీలు పంపి, పేద వర్గాల రైతులకు తెడ్డు చూపుతున్నారని రైతుల విమర్శ. అదీ కాకుండా కాటాలు వేసిన మొక్కజొన్న బస్తాలు లారీల్లో తరలించాలంటే వెయిటింగ్ చార్జీ పేరుతో ఒక్కో బస్తాకు పది రూపాయలు చొప్పున కమీషన్లు వసూలు చేస్తూ లక్షలు దోచుకుంటున్నా.. సంబందించిన అధికారుల పర్యవేక్షణ కాదు కదా పట్టించుకున్న పాపాన పోవడం లేదు ..ఇలా అడుగడుగునా వ్యవసాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా కొందరు అధికారులు వ్యవహరిస్తూ వారి అండదండలతో దళారీ రాజ్యం అడుగడుగునా రెచ్చిపోతూ రైతు కరెక్కల కష్టాన్ని నిలువునా దోచుకుంటున్నారని రైతులు ముక్త కంఠంతో ఆరోపిస్తున్నా కూడా చెర్యల నోచుకోని దుస్థితి దైన్యంగా మారింది.అటు వ్యవసాయ శాఖ ముందస్తు అంచనా లేకపోవడమే ఇంతటి ఇబ్బంది గల ప్రధాన కారణం. సంబంధిత వ్యవసాయ శాఖ ఉన్నతాది .కారులు తక్షణమే స్పందించి, సొసైటీలో దళారీల అగడాలను అరికట్టి.. రైతులకు సకాలంలో గన్నీ సంచులు, లారీల సమాకూర్చేలా పటిష్ట చెర్యలు చేయట్టి ,ఆదుకొవాలని రైతులు కోరుతున్నారు.






## అటవీ శాఖ డి ఆర్ ఓ మృతి పట్ల సంతాపం

*కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

కప్పల బంధం రోడ్డుకు చెందిన అటవీ శాఖ డి ఆర్ ఓ రిటైర్డ్ ఉద్యోగి



ఐ. లక్కినేని సూర్యనారాయణ రావు గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు యూత్ నాయకులు వారి మృతి పట్ల సంతాపం, సానుభూతి వ్యక్తం చేస్తూ వా రి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# వేసవి తాపానికి..రాగి అంబలి.

**పోషకాల నిధి..రాగి జావ.**

**శరీరానికి చల్లదనం ఇస్తూ..దాహాన్ని తగ్గిస్తుంది.**

**ఐరన్ పెంచి రక్తహీనతను తగ్గిస్తుంది.**

**పిల్లలకు శక్తి.. బలం అందిస్తుంది.**

**బరువు తగ్గడంలో సహాయ పడుతుంది.**

**మధుమేహం(షుగర్) నియంత్రణకు**

**ఉపయోగపడుతుంది.**

**రక్తపోటు నియంత్రణలో సహాయం.**

**కొలెస్ట్రాల్ తగ్గించి..**

**గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.**

*ఏన్కూరు,ఏప్రిల్ 19, ప్రభాత వార్త :*

ఎండా కాలంలో సూర్యుడి వేడి దెబ్బకి మన శరీరం అల్లాడిపోతుంది.సమ్మర్ లో శరీరాన్ని లోపల నుంచి చల్ల బరిచే సాంప్రదాయ వంటకాలను ఆశ్రయిం చడం మన భారతీయ ఇళ్లలో అనాదిగా వస్తున్న ఆచారం..ఈ వేసవిలో మి మ్మల్ని చల్లగా ఉంచడమే కాకుండా..ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిం చే అద్భుతమైన పానీయం రాగి అంబలి.ఎండా కాలం వచ్చిందంటే చాలా మంది రకరకాల చల్లని పానీయాలు..జ్యూసులు..బట్టర్ మిల్క్..లస్సీలు..తా గుతూ..దాహాన్ని తీర్చుకుంటారు.అయితే ఆరోగ్యం పై శ్రద్ధ ఉన్నవారు మా త్రం..సంప్రదాయ పానియ మైన రాగి అంబలిని ఎంపిక చేసుకుంటారు.వేస విలో శరీరానికి చల్లదనాన్ని అందించే అంబలి మించిన..ఆరోగ్యకర పానీయ ము లేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.ధాన్యాలలో శ్రేష్టమైన రాగులను ఎండబెట్టి..మెత్తగా దంచినా పొడిని నీళ్ల లో వేసి బాగా మరిగించి..జారుగాత యారు చేసే జావనే అంబలి అంటారు.మొలకెత్తిన రాగులతో అంబలి చేస్తేమ రింత పోషక విలువలు లభిస్తాయి.రుచికి అనుగుణంగా..జీడి పప్పు..వేరు శ నగలు..కిస్మిస్..జాజికాయ వంటి పదార్థములు కలుపుకోవచ్చు.లేకపోతే ఉ ప్పు..కారం వేసి సాదాసీ దాగా తీసుకోవడం మరింత ఆరోగ్యదాయకం.

**రాగి అంబలి తాగితే లాభాలు..**

వేసవిలో ప్రతిరోజు రాగి అంబలి తీసుకుంటే..శరీరానికి చల్లదనం పెరిగి..ఐర న్ శాతం పెరుగుతుంది.రక్తహీనత స మస్యను తగ్గించడంలో రాగులు కీలక పాత్ర పోషిస్తాయి.ఎదుగుతున్న పిల్లలకు శక్తి..బలం అందిస్తుంది..ఆకలి ని యంత్రణతో బరువు తగ్గడంలో



సహాయపడుతుంది.అలసటను తగ్గించి శ రీర దృఢత్వాన్ని పెంచుతుంది.క్రమం తప్పకుండా తీసుకుంటే..వృద్ధాప్య ప్ర భావాలు ఆలస్యమవుతాయి.పలు వ్యాధులకు ఉపశమనం రక్తపోటు..మ ధు మేహం..నియంత్రణలో ఉండేందుకు దోహదపడుతుంది.అధిక వేడి..నీర సం వంటి సమస్యలను తగ్గిస్తుంది.స్థూ లకాయం తగ్గించడంలో సహాయకా రి..కొలెస్ట్రాల్ తగ్గించడంలో ఉపయోగకరం..శరీరానికి బలం..పుష్టి అంది స్తుంది.

**రాగి అంబలి తాగితే..**

1.రక్తపోటు..షుగర్ వ్యాధి ఉన్నవారు అంబలి తాగితే నియంత్రణలోకి వస్తా యి.2.రక్తస్రావంతో ఇబ్బంది పడుతున్న వారు తాగితే రక్తం గడ్డ కట్టుకుంటుం ది.3.నీరసంతో క్షీణించిన వారికి..అమితమైన వేడితో బాధపడుతున్న వారికి అంబలి చాలా ఉపయోగకరం.4.స్థూల కాయం సమస్యతో ఇబ్బంది పడే వా రు..ప్రతిరోజు ఉదయం రాగి అంబలి త్రాగడం శ్రేయస్కరం.5.బలకారంగా వీ ర్య పుష్టిని ఇచ్చేదిగా రాగి అంబలి మేలు చేస్తుంది.6.కొలెస్ట్రాల్ తగ్గించేందు కు అధిక బరువును తగ్గించేందుకు రాగులు ఎంతగానో ఉపయోగపడతా యి.వైద్యుల సూచన..ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి.డాక్టర్ బాలకృష్ణ. వేసవిలో ఎక్కువగా అలసిపోతుంటాము.చిన్న పని చేసిన నీరసం వచ్చేస్తుంటుంది..పూర్వం మన పెద్దలు..రాగి వంటకాలను ఎక్కువగా తీసుకునే వారు.రాగుల లో అనేక పోషకాలు ఉంటాయి.

**వేసవి లో రాగి అంబలి తాగడం వల్ల..**

దాహం తీరడమే కాకుండా శరీరానికి కావలసిన పోషకాలు..అందు తాయి.చిన్న.. పెద్ద..తేడా లేకుండా ప్రతి ఒక్కరు దీనిని ఆహారంలో భాగం చే సుకోవాలి. వేసవి తాపాన్ని తరిమికొట్టేందుకు రాగి అంబలి అత్యుత్తమ పా నీయం మని..ముఖ్యంగా డయాబెటిస్..బరువు నియంత్రణలో రాగులు



ఎం తో ఉపయోగపడ తాయని వైద్యాధికారి బాలకృష్ణ తెలిపారు. సంప్రదాయ ఆ హార పద్ధతుల్లో భా గమైన రాగి అంబలి..వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడే సహ జమైన పానీయమని..ఇది వేసవి కాలంలో మంచి సంజీవనిగా పని చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు

# గురుకుల సిఓఈ కళాశాల ప్రతిభా ప్రవేశ పరీక్షలు విజయవంతం

**- గురుకులం ఆర్సి ఓ.అరుణకుమారి**



భద్రాచలం ప్రభాతవార్త: తెలంగాణ గిరిజన గురుకుల సి ఓ ఈ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించిన ప్రతిభ ప్రవేశ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని గురుకులం ఆర్ సి ఓ మరియు పరీక్షల పరిశీలన అబ్జర్వర్ అరుణకుమారి అన్నారు. ఆదివారం భద్రాచలంలోని సి ఓ ఈ కళాశాలలో జరుగుతున్న ప్రవేశ పరీక్షా కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత ఖమ్మం జిల్లా పరిధిలో మొత్తం ఐదు సెంటర్లలో ప్రతిభా ప్రవేశ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో ప్రతిభ పాఠశాల ఖమ్మం, తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభకళాశాల దమ్మపేట, తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాల సుదిమల్ల, తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాల భద్రాచలం, తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల భద్రాచలం నందు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ ఐదు పరీక్షా



కేంద్రాల నందు 1692 మంది విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు వచ్చి చేసుకోవడం జరిగిందని, దానిలో 1468 మంది హాజరైనారని, 254 మంది గైరాజరైనారని, మొత్తం ఎంపీసీ బాలురు 773 గాను 672 మంది, అదేవిధంగా బాలికలు 406 గాను 363 మంది, బైపిసికి సంబంధించి బాలురు 332 కు గాను 276 మంది, బాలికలు 587 గాను 520 మంది మొత్తం 88.59 హాజరైనారని అన్నారు. ఈ పరీక్షలు అన్ని సెంటర్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని అన్నారు.

# వైభవోపేతంగా గోదావరి నదిహారతి

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:





భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితులు మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో ప్రతి ఆదివారం గోదావరి నదికి భక్తుల సహాయ సహకారాలతో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన చేసిన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, చావ లక్ష్మీ నారాయణ దంపతులు మరియు బూసి రెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం నైవేద్యం భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సురేష్ వర్మ, రామాచార్యులు, తేజ శర్మ, ప్రసాద్ శర్మ, ఫణి కుమార్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు ప్రకాష్ రాజ్‌పై బిజెపి నేతలు ఫిర్యాదు

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణానికి చెందిన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కుంజా ధర్మారావు ఆధ్వర్యంలో సినీ నటుడు ప్రకాష్ రాజ్‌పై భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ.. ఇటీవల ఒక ప్రజా వేదికలో పవిత్ర హిందూ ఇతిహాసమైన రామాయణంకు సంబంధించిన వ్యాఖ్యలలో, శ్రీరాముడు ఉత్తర భారతీయుడని, సీతారామ లక్ష్మణులు లంకలో పండ్లు దొంగతనం చేయడం వలన యుద్ధం జరిగిందని చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వెల్లడించారు.వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండటమే కాకుండా, భద్రాచలం వంటి దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన ప్రాంతంలో సామాజిక సమైక్యతకు భంగం కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ప్రకాష్ రాజ్‌పై వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, అందుబాటులో



ఉన్న వీడియోలు, సోషల్ మీడియా పోస్టులు మరియు ఇతర ఆధారాలను పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. హిందూ సంప్రదాయాలు, విశ్వాసాలను కించపరిచే విధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, ముత్యాల శ్రీనివాస్, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, బోడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:** ఆదివారం దర్శి శ్రీరామమూర్తి 16 వ వర్ధంతి సందర్భంగా భద్రాచలంలోని సరోజినీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా తొలి తరం తెలంగాణ పోరాట యోధులు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మరియు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు అయిన తిప్పన సిద్ధులు, ప్రముఖ రోటరీ నాయకులు, లైన్స్ క్లబ్ సభ్యులు, ఆల్ పెన్షనర్స్ సభ్యులు అయిన యోగి సూర్యనారాయణ, అజీమ్, కన్నయ్య లాల్. కే ఎస్ ఎల్ వి ప్రసాద్, సుబ్బయ్య చౌదరి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు దర్శి శ్రీరామమూర్తి బంధువు ఎస్.రాజా శ్రీనివాస్,దర్శి తిరుమలరావు,



తదితరులు పాల్గొని శ్రీరామమూర్తి సేవలను కొనియాడారు. అనంతరం వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ ఉపాధ్యక్షులు ఎం.హరినాథ్,జి.మురళీకృష్ణ, సుబ్రహ్మణ్యం, చుక్క రాంబాబు,రామరాజు,కిషన్ రావు,నాళం సత్యనారాయణ, జి.సి.సి. కోటేశ్వరరావు, దుర్గాప్రసాద్, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.




# గిరి దర్బార్ కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**- ఐటీడీఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త:



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**- భద్రాచలం తహసిల్దార్ వెంకటేశ్వర్లు**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:



సోమవారం నాడు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు తహశీల్దార్ కార్యాలయం భద్రాచలం నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల మండలాధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రజలందరూ తప్పనిసరిగా ఈ ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు. కావున మండల ప్రజలు ఇట్టి అవకాశమును సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సరోజమ్మకు సత్కారం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

వృద్ధాశ్రమంను సరోజినమ్మ గత అనేక సంవత్సరాల నుంచి వృద్ధాశ్రమం స్థాపించి వందలాదిమంది వృద్ధులకు, అనాధలకు ఆశ్రమం కల్పించి సేవలకు గాను ఆదివారం ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిప్పన సిద్ధులు, యేగి సూర్యనారాయణ, అజీమ్, రాజా శ్రీనివాస్,తిరుమలరావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, సుబ్బయ్య చౌదరి, తదితరులు సత్కరించి ఆల్ పెన్షనర్స్ నూతన డైరీ ని క్యాలెండర్ ను అందజేశారు. అనంతరం ఇటీవలే పదవీ విరమణ చేసిన సరోజమ్మ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్‌లో సభ్యత్వంను స్వీకరించారు.



# రైతు శ్రేయస్సే మా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

**నెల్లికుదురు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

రైతుల శ్రేయస్సు మా ప్రభుత్వ లక్ష్యమని రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ విధానమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు ఆదివారం మండలంలోని ఆలేరు, శ్రీరామగిరి, రామన్నగూడెం, ఎర్రబెల్లి గూడెం, మేచరాజుపల్లి గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల



ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని అందులో భాగంగా అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు రుణమాఫీ చేశామన్నారు పేదల కొరకు రేషన్ కార్డులు సన్న బియ్యం అందించడం ఘనత తమదేనన్నారు జిల్లాలో ఎక్కడలేని విధంగా రైతుల సౌకర్యం కోసం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడి మార్క్ ఫెడ్ ద్వారా మొట్టమొదటిగా నెల్లికుదురు మండలంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రైతులందరూ తమ ధాన్యాన్ని తేమ శాతం 14 లోపు ఉండే విధంగా తూర్పార పట్టుకొని మార్కెట్ కు తెచ్చి ప్రభుత్వ గిట్టుబాటు ధర పొందాలన్నారు సన్న రకం కు బోనస్ ఇవ్వడంతో పాటు దొడ్డ రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి, మాదరి ప్రశాంత్ , గుండెబోయిన ఉష అశోక్, తూర్పాటి శంకర్, పులి వెంకన్న, ఉప సర్పంచులు జీలకర్ర సాంబమూర్తి, రామగిరి సుమన్,పి ఏ సి ఎస్ ప్రత్యేక అధికారులు రమేష్ మనోహర్ సీఈవోలు కత్తుల వెంకన్న, బంధారపు యాదగిరి,పులి సుభాష్ నాయకులు గొల్లపల్లి ప్రభాకర్, సత్యపాల్ రెడ్డి, పట్నం శెట్టి నాగరాజు, ఆకుతోట సతీష్, పెరుమాండ్ల రాజు, వెంకటేష్ మద్ది రాజేష్, సతీష్, బందారు మల్లయ్య ఆయా గ్రామాల వార్డు సభ్యులు ముఖ్య నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# యువత వ్యాపార రంగంలో పట్టు సాధించాలి

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

**నెల్లికుదురు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

యువత ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని వ్యాపార రంగం వైపు అడుగులు వేసి అందులో పట్టు సాధించడమే కాక పురోగతి చెందాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు ఆదివారం మండలంలోని నైనాల గ్రామానికి చెందిన యువకులు ఇద్దరు అన్నదమ్ములు తోట రమేష్,సురేష్ లు కేంద్ర ప్రభుత్వం పీఎం ఈజీపి పథకంలో భాగంగా ఎస్వీఆర్ ఇండస్ట్రీ ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతు కేంద్రానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు యువత ఆర్థికంగా బలపడాలంటే వ్యాపార రంగమే సరైన మార్గం అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ ముదిరాజు యువత వృత్తి వ్యాపార రంగాల్లో మెలకువలు నేర్చుకొని ఇతరుల కంటే భిన్నంగా ఆలోచించి ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాలను మంచిగా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వేరువేరుగా పాల్గొన్న వారిలో నైనాల గ్రామ సర్పంచ్ యాసం సంధ్యా రమేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు గుగులోతు మదన్ లాల్, మండల అధ్యక్షుడు చందు రాజు నాయకులు నల్లని పాపారావు, బిక్షపతి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**నెల్లికుదురు ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**

రైతుల ధాన్యం కొనుగోలు చేయాలంటూ మండలంలోని మునిగలవేడు గ్రామ రైతులు మహబూబాబాద్ తొర్రూర్ ప్రధాన రహదారిపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు రోడ్డుపై బైఠాయించి రాకపోకలను నిలిపివేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపెల్లి



సైదులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని రైతులు కల్లాల్లో పోసి రోజులు గడుస్తున్న ఇంతవరకు అధికారులు కాంటాలు నిర్వహించడం లేదని గ్రామంలో రాజకీయాలను రైతులకు పులిమి వారి నోట్లో మట్టి కొట్టొద్దని అన్నారు అధికారులు వెంటనే స్పందించి రైతుల ధాన్యం కొనుగోలు చేయకుంటే ఈ వేసవికాలంలో కల్లాల దగ్గర రైతులు వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా దృష్టి సారించి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు రైతులు ధర్నా చేస్తున్న విషయం స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు న్యాయం జరిగేలా అధికారులతో చర్చించి కాంటాలు నిర్వహించేలా చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు

# ఆర్ట్స్ కళాశాలలో క్రికెట్ క్రీడా పోటీలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఒకరోజు క్రికెట్



క్రీడా పోటీలను ఆదివారం నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక చురుకుదనం పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఈ పోటీలలో ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్, సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, క్రీడా విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఏ.టి.బి.టి. ప్రసాద్, అధ్యాపకులు జితేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవంతంగా అలుమ్నీ మీట్ కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

కే.యు. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో ఆదివారం అలుమ్నీ మీట్ను ఉత్సాహభరితంగా విజయవంతంగా నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు (అలుమ్నీ) ఈ కార్యక్రమంలోపాల్గొని తమ విలువైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.వారు అవకాశాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో సూచనలు అందించడంతో పాటు, భవిష్యత్తులో విజయాన్ని సాధించడానికి కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. బీటెక్ పూర్తయ్యాక కూడా కళాశాలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని, జూనియర్లకు సహాయం చేసి వారిని ప్రోత్సహించాలని సూచించారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా నిలిచి వారి భవిష్యత్తును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలపై స్పష్టతతో ముందుకు సాగుతూ, కష్టపడే నైజాన్ని అలవరచుకుంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయాన్ని సాధించగలరని తెలిపారు. అలుమ్నీ అనుభవాలను ఆదర్శంగా తీసుకుని, నిరంతరం నేర్చుకుంటూ స్వీయ అభివృద్ధి దిశగా కృషి చేయాలి" అని ప్రేరణాత్మకంగా సూచించారు.ఈ అలుమ్నీలు ప్రస్తుతం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్లో అసిస్టెంట్ ఇంజినీర్లు, ఏపీ ట్రాన్స్కో, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్లో మేనేజర్లు, టీజీహెచ్సీసీలో ఏఈలు, సీఏడీ రంగంలో నిపుణులుగా వివిధ ప్రతిష్టాత్మక స్థానాల్లో పనిచేస్తున్నారన్నారు.

# నేడు తల్లాడలో జిల్లా రైతు సంఘం మహాసభలు

- రైతులెదుర్కొంటున్న సమస్యలపై ప్రధాన చర్చ
- మొక్కజొన్నరైతులు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంపై ప్రధాన ఎజెండా
- కౌలు రైతులకు కోసం ప్రత్యేక చట్టం చేయాలని కార్యచరణ

**తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**



జిల్లాలో మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ధరణి పోర్టల్ వచ్చాక కూడా రైతులకు పాస్బుక్ మంజూరు కావడం లేదని, ఖమ్మం జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్ళ నుండి ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టుకు ప్రభుత్వం బడ్జెట్లో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయకపోవడం సోమవారం తల్లాడలో జిల్లా రైతు సంఘం మహాసభలు ప్రధాన ఎజెండాగా చర్చ జరగనుంది. ఈ సందర్భంగా స్థానిక వాసవి కళ్యాణ మండపంలో జరిగే మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతారని ఈ సమావేశంలో విద్యుత్ సంస్థల్లో మార్కెట్ ముసాయిదా బిల్లును వ్యతిరేకిస్తూ రైతన్నలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యపై చర్చ జరగనుంది. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలంటే ప్రభుత్వం రూ. 9 వేల కోట్ల రూపాయలు కేటాయింపు చేయాల్సి ఉందని గుర్తు చేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్ల స్కీమ్లు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా స్థానిక కళ్యాణమండపంలో దివంగత కాసాని ఐలయ్య, సామినేని రామారావు ప్రాంగణంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీనియర్ నాయకులు తాతా భాస్కర్రావు, పులి వెంకట నర్సయ్య, గుంటుపల్లి వెంకటయ్య, నల్లమోతు మోహన్రావు, షేక్ మస్తాన్, సైదులు, సత్తెనపల్లి నరేష్, ఏర్పాట్లను పర్యవేక్షించి విజయవంతం చేయాలని కోరారు.

# ఎంపీ నరేందర్ రెడ్డిని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు దు,నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు (ఎంపీ) నరేంద్రరెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహ మ్మద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన శాలు వా కప్పి సత్కరించారు.పుష్పగుచ్ఛం అం దించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు ఏపూరి మ హేంద్ర కుమార్,తోటకూరి శివయ్య,ఓబీసీ జిల్లా అధ్యక్షులు పువ్వకాయల వీరభద్రం, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్,ఎంసీ డైరెక్టర్ జి.గబ్బు నాయక్, ఏపూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ

**కొత్తగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



హైదరాబాదులో మైనర్ శస్త్ర చికిత్స అనంతరం పక్షం రోజుల తర్వాత కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్న శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు ఆదివారం పలువురు వినతి పత్రాలు సమర్పించారు. స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ కు చేరుకున్న ఆయనను కలిసేందుకు పలువురు వచ్చారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పోడు భూములు రహదారులు డ్రైన్లు తాగునీటి సమస్యలపై పెద్ద ఎత్తున వినతులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాధాన్యత క్రమంలో



ఇప్పటికే మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశామని, నియోజకవర్గంలోని పట్టణాలు గ్రామాలు పల్లెలు మొదలుకొని అభివృద్ధి పదములో నడిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత సమస్యలపై ఇప్పటికే అసెంబ్లీలో పలుమార్లు మాట్లాడానని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు ముత్యాల విశ్వనాథం, కంచర్ల జమలయ్య, వేషం శెట్టి పూర్ణ చంద్ర రావు, చలిగంటి శ్రీనివాస్ వాసిరెడ్డి మురళి, కార్పొరేటర్లు సర్పంచులు, మహిళా నాయకురాలు రత్నకుమారి లక్షి ్మ షాహిన్ ఇస్కాఫ్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి విలువలేని జిల్లా కమిటీలో కొనసాగలేను: మాజీ ఎంపీటీసీ భద్రం

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** త్యాగానికి విలువలేని జిల్లా కమిటీ లో తాను కొనసాగలేను అని మాజీ ఎంపీటీసీ భద్రం తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో... పిసిసి నియమనిబంధనలు పాటించలేదు అంటూ విమర్శలు కాంగ్రెస్ పార్టీలో డీసీసీ జిల్లా కమిటీ చిచ్చు పెడుతోందని, వలసవాదులకు పెద్దపీట వేసి కాంగ్రెస్ వాదులకు అన్యాయం చేయడమే కాకుండా, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా డీసీసీ పని చేస్తా ఉన్నారని ఆరోపించారు. కనీసం గౌరవం ఇవ్వడం లేదంటూ విమర్శలు చేసారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏంటనేది అందరికి తెలిసిన విషయమే అందులోను ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిస్థితి మరీ దారుణం అటువంటి సమయంలో కూడా ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీని విడకుండా పార్టీ కండువా కప్పుకుని తిరిగిన వాళ్లలో అతి తక్కువ మందిలో ఒకరు సుజాతనగర్ మండలం గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం ఒకరు. తాతల కాలం నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ తోలుత వార్డు మెంబెర్ గా, తర్వాత ఎంపీటీసీగా ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచిన వ్యక్తి కసనబోయిన భద్రం. గత స్థానిక ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఎన్ని



ప్రలోభాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీ హస్తం వీడని నీఖార్సైన కాంగ్రెస్ వాది నేడు డిసిసి నూతన కమిటీ నియామకంపై తీవ్ర విమర్శలు చేశారు. పిసిసి నియమ నిబంధనలు ప్రకారం ఐదు సంవత్సరాల కంటే సీనియర్లుగా ఉన్న నాయకులకు కొత్త కమిటీలు స్థానం కల్పియాల్సిన అవసరం ఉన్నప్పటికీ డిసిసి ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులను రాజకీయంగా అడ్డుకోవాలని ఒక దురుద్దేశంతో ఉద్దేశపూర్వకంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుల కష్టాలు వారు ఎదుర్కొన్న ఇబ్బందులు వారికి జరిగిన అవమానాలు తెలిసి కూడా పిసిసి ఎజెండాను పక్కనపెట్టి తనకున్నటువంటి సొంత అజెండాను అమలు పరిచినట్లు కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీని చూస్తుంటే అర్థమవుతుందని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు ఎదుర్కొంటున్న పరిస్థితికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు అని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం కూడా లేని వ్యక్తులకు జిల్లా కమిటీలో స్థానం కల్పించడం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అప్పుడు బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీని చులకన చేస్తూ మమ్మల్ని ఇబ్బందులు గురి చేసిన నాయకులకు మళ్లీ మా పార్టీలోనే పదవులు కేటాయింపు జరగడం ఎంతోమంది సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల మనోభావాలను దెబ్బతీస్తుంది దెబ్బతిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం...

**రుద్రంపూర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా పంచాయతీలో తాగునీటి సమస్య ఏర్పడకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్ కళ్యాణి స్పష్టం చేశారు. ఆదివారం పంచాయతీ ప్రజలకు తాగునీటి సరఫరా చేసే బోరు మరమ్మత్తుల గురి కావడంతో వెంటనే ఆమె స్పందించి హుటాహుటిన మరమ్మతులు చేయించారు. వేసవిలో ప్రజలు నీటి ఎద్దడికి గురికాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా పంచాయతీలో పరిశుద్ధ పనులపై





ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీల మేరకు కట్టుబడి పని చేస్తానని, పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పాలకవర్గంతో, పాటు ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

## ములకలపల్లిలో ఘనంగా "ఎం.ఎస్ బేక్ హౌస్" ప్రారంభం

**ములకలపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన ములకలపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఎస్ బేక్ హౌస్ – బేకరీ స్వీట్స్ దుకాణాన్ని ఆదివారం స్థానిక ఎస్.ఐ మధు ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎస్.ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్న తరహా వ్యాపారాల స్థాపనతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఆహార పదార్థాల విషయంలో యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విశ్వసనీయమైన సేవలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించి సంస్థ అభివృద్ధి చెందాలని



ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు శనగపాటి శీతారాములు, బండి కొమరయ్య, కొమ్ము నాగరాజు, పుష్పాల చందర్రావు, ముదిగొండ రాంబాబు, రఫీ, శనగపాటి రవి, సికిందర్, పువ్వాల శ్రీనివాస్, బండారి శివ, సాగర్, తిలక్, యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్, బుజ్జి, సమి తదితరులు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.




## "గోక్కోలేక చస్తున్నాయ్"...

### - చర్మ రోగంతో వీధి కుక్కలు నరకయాతన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19 :**



గ్రామాలు, పట్టణాలు, జనావాస ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ వీధి కుక్కలు స్వేచ్ఛగా తిరుగుతుంటాయి. వీటికి రాత్రి, పగలు అనే తేడానే ఉండదు. కొన్ని కుక్కలను కొంత మంది ఇష్టంగానే పెంచుకుంటూ ఉంటారు. కొన్నేళ్ల నుంచి వీధి కుక్కల సంఖ్య గ్రామాల్లో గణనీయంగా పెరిగింది. వీటి సంఖ్యాబలం ఎక్కువగా ఉన్న చోట ఒక్కోసారి జనం వెంట కూడా పడతాయి. ఒక్కోసారి దాడి చేసి మనుషులను సైతం గాయపరుస్తుంటాయి. ఇదో ప్రమాదకర విషయం. రాత్రి సమయంలో గ్రామాల్లోని కూడళ్ళలో సమూహాలుగా ఒకే చోట సంచరిస్తూ ఉంటాయి. కొత్త వ్యక్తులు ఆ ప్రాంతానికి రాత్రి వెళితే వెంటబడి మరీ భయభ్రాంతులకు గురిచేస్తాయి. చాలా చోట్ల వీధి కుక్కల బెడద ప్రజలకు సమస్యగానే మారింది. కానీ కొన్ని నెలలుగా వీధి కుక్కలకు కొత్త రకం చర్మవ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ వ్యాధి సోకిన కుక్కలు, చిన్న కుక్క పిల్లలకు కూడా శరీరంపై చర్మం మొత్తం ఎర్రబారి పుండ్లు ఏర్పడుతున్నాయి. చెవులు, మొఖం, పొట్ట భాగంలో వాటి వెంట్రుకలు ఎక్కువగా ఊడిపోతున్నాయి. చర్మం ఎర్రబారి చిన్న చిన్న పుండ్లు ఏర్పడడంతో నానా అవస్థలు పడుతున్నాయి. ఈ వ్యాధికి ఎక్కువగా దురద లక్షణం ఉండటంతో అవి నిరంతరం గోక్కునే పనిలోనే ఉన్నాయి. దురద కారణంగా వీధుల వెంట ఆహారం, నీళ్లు లేకుండా తిరుగుతూ నరకయాతన అనుభవిస్తున్నాయి. వ్యాధి బారిన పడిన కొన్ని కుక్కలు నిరసించి మరణిస్తున్నాయి. ఇటు వంటి చర్మవ్యాధి సోకిన కుక్కలు ఇళ్ల వైపు వస్తుంటే వాటిని చూసి జనం భయపడుతున్నారు. ఈ చర్మ వ్యాధి ఒక్కో కుక్క నుంచి మరొక దానికి వేగంగా వ్యాప్తి చెందడంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా వీధి కుక్కలు చర్మవ్యాధులతోనే దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారులు కుక్కల్లో వ్యాప్తి చెందిన చర్మవ్యాధి నివారణ కోసం తగు చర్యలు తీసుకునేందుకు ఆలోచన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్ కు మాతృవియోగం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:** మండలం పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్ కు మాతృవియోగం జరిగింది. ఆయన తల్లి సైదులమ్మ కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురైంది. ఆదివారం తెల్లవారుజామున ఆమె అకస్మాత్తుగా కన్నుమూశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యదళ్లపల్లి వీరభద్రం, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, సర్పంచులు బాదావత్ రాంబాబు, బానోతు మంగులాల్, చింతా జగన్నాథం, ఆంగోతు రామారావు, బోడ దుర్గా భీమారావు, ప్రసాద్ పలువురు సర్పంచులతో పాటు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాప సానుభూతి తెలిపారు.



## కొనసాగుతున్న విరాళాల పర్వం...

### - చదివిన పాఠశాలకు చేయూత

### - నెల్లిపాక పూర్వ విద్యార్థుల ఆదర్శం

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 19;**

నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి చేయూతనందిస్తూ ఆదర్శంగా నిలిచారు. చదివిన పాఠశాలకు కొంతైనా సహాయం చేసి ఋణం తీర్చుకోవాలనే తపనతో వారు ముందుకు రావడం ప్రశంసనీయం. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు ఆటో కొనుగోలు నిమిత్తం గ్రామ సర్పంచ్ మంద్రు రామకృష్ణ గ్రామంలోని ఉన్నవారు విరాళాలు అందించాలని అభ్యర్థన మేరకు గ్రామస్థులు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సహాయం అందిస్తున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చావా రామకృష్ణ రూ.50,000, నిడదవోలు అనిత, దుర్గారావు దంపతులు రూ.25,000 సహాయం చేశారు. అలాగే పుట్ట అనిల్ కుమార్ రూ.10,000 ఆటో కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించారు.తమకు విద్యాబోధన చేసి జీవితంలో స్థిరపడేందుకు మార్గం చూపిన పాఠశాలకు తిరిగి సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు.



ఈ సహాయం ద్వారా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆటో కొనుగోలు తో వారి ప్రయాణం మెరుగుపరచడం ద్వారా విద్యను అందించడం సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంద్రు రామకృష్ణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఈ సేవా కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని ఇటువంటి కార్యక్రమాలు మరింత మంది పూర్వవిద్యార్థులను ప్రేరేపించి, పాఠశాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తమవుతోందని చదివిన పాఠశాలకు చేయూతనిచ్చే ఈ గొప్ప కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.




## పువ్వాడను కలిసిన " భీమా"

**కొత్తగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకుడు భీమా శ్రీధర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మంలోని ఆయన నివాసంలో కప్పి సన్మానించారు. మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేద్దామని అన్నారు.

## మండే ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - వైద్యులు నవ్య కాంత్

**కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

మండే ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్లూరు ప్రభుత్వ వైద్యులు నవ్య కాంత్ ప్రజలను కోరారు. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడని ఈ సంవత్సరం వేసవిలో ఉష్ణోగ్రతలు చాలా తీవ్రంగా ఉండబోతున్నాయని కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని లేనిచో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వైద్యులు నవ్య కాంత్ సూచిస్తున్నారు.

### - తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

ఎండలో ప్రయాణాలు శారీరక శ్రమ కలిగించే పనులు మానుకోవాలి. అత్యవసరమైతేనే బయటికి రావాలి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల మధ్యలో బయటకు రాకుండా ఉండటం చాలా మంచిది .ఎండలో బయటకు తిరిగేవారు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ముఖానికి రుమాలు ధరించాలి. నూలు వస్త్రాలను ధరించడం ప్రయాణాల్లో కానీ ఇంట్లో ఉన్నప్పుడు కానీ తరచుగా మంచినీరు నిమ్మరసం లేదా మజ్జిగ రసాన్ని కొద్దికొద్దిగా తాగుతూ ఉండాలి. నూనె పదార్థాలను మరియు ఆహార పదార్థాలను మాంసాహారాన్ని తినడం వీలైనంతవరకు మానాలి. తేలికగా జీర్ణమయ్యే కూరగాయలు, పండ్లు, పండ్ల రసాలు, కొబ్బరినీళ్ల ,మజ్జిగ రసం వంటివి ఎక్కువ తీసుకోవాలి వేసవిలో మద్యపానం మరియు ధూమ పానం కు దూరంగా ఉండాలి. ఇంటిలో ఫ్యాన్లు కూలర్లు మరియు ఏసీలు వంటివి వినియోగించాలి.ఇంటిలో ఎల్లప్పుడూ తలుపులు కిటికీలు తెరిచి గాలివీచే విధంగా ఉండాలి. చిన్న పిల్లలు గర్భిణీలు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు, ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి.

### - వడదెబ్బ లక్షణాలు...

వడదెబ్బ తగిలిన వారిలో శరీర ఉష్ణోగ్రత పెరగటం చెమటలు పట్టడం తలనొప్పి వికారం వాంతులు, గుండె, దడ, ఆయాసం మతిభ్రమించడం స్పృహ కోల్పోవడం వంటి



లక్షణాలు ఉంటాయి. వడదెబ్బ తగిలిన వారిని నీడ ఉన్న ప్రదేశానికి కానీ ఫ్యాను కిందకు కానీ తీసుకువచ్చి వస్త్రాలను వదులు చేసి తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి. ఓఆర్ఎస్ ద్రావణం లేదా ఉప్పు చక్కెర కలిపిన నీటిని తాగించి వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. బస్టాండ్ లో, ప్రభుత్వ కార్యాలయాలు ఉపాధి పనులు గ్రామపంచాయతీలు ఆరోగ్య ఉప కేంద్రాలు వంటి చోట్ల ప్రజల అవసరం కొరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచడం జరిగిందని వైద్యులు నవ్య కాంత్ పేర్కొన్నారు. ఈ విషయమై ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

## గడ్డి మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండల పరిధిలోని వర్క్ షాప్ గ్రామానికి చెందిన సమ్మయ్య (50) అనే వ్యక్తి ఆదివారం పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడు సమ్మయ్య పొలం పనులకు వెళ్లి ఇంటికి తిరిగివచ్చి మనస్తాపానికి గురై గడ్డి మందును సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా కుటుంబ సభ్యులు అతన్ని దుమ్ముగూడెం పి హెచ్ సి కి తరలించారు అక్కడ నుండి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు దీంతో వర్క్ షాప్ గ్రామంలోని విషాద ఛాయలు అలముకున్నాయి.

## ఏప్రియల్ 21న శ్రీ ఆత్మా రాముని కళ్యాణం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఆత్మా రామ చంద్రస్వామి వారి కళ్యాణం ఈనెల 21వ తేదీ మంగళవారం జరగనుంది ఈనెల 20వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండి శ్రీ ఆత్మా రామ చంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామివారికి విశ్వక్సేన పూజ భగవత్ పుణ్యా వచనం పరిషదక్షిణ రక్షా స్తోత్రం రిత్విక్ వరుణం మృత్సాం గ్రహణం అంకురార్పణ గరుడా దివాసం ధ్వజారోహణ బలిహరణ ఎదుర్కోలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు 21వ తేదీ మంగళవారం అభిజిత్ లగ్నంలో శ్రీ ఆత్మారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ శేషయ్య తెలిపారు స్వామి వారి కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన విజ్ఞప్తి చేశారు కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నాయకులకు సన్మానం

**కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మా రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక సభ్యురాలు ఇజ్జగాని శ్రీలత, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సిరా ఉద్దీన్ లను మత్తి శ్రీనివాసరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బూరి కొండయ్య, యార్మల నర్సి రెడ్డి, భూక్య రవీంద్రబాబు (సర్పంచ్), యరకరెడ్డి బసివి రెడ్డి, వణుకూరి నర్సింహారెడ్డి, యలమ రెడ్డి వెంకట రామి రెడ్డి, శీలం నారాయణ రెడ్డి, బొద్దు అప్పయ్య, షేక్ నబీ, వేముల కృష్ణ, షేక్ జానీ, షేక్.ఖాజీ, అవులూరి శ్రీనివాస రెడ్డి, జక్కు కృష్ణయ్య, అంజమ్మ, శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.



## నియంత్రికల వద్ద ఎర్త్ పైపులకు నీరు

**కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని పెద్ద కొరుకొండి కల్లూరు విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో నియంత్రికల వద్ద ఎర్త్ పైపులకు నీరు పోసి విద్యుత్తు తగ్గులు ఎలాంటి అంతరాయం లేకుండా మండే వేసవికి నీటిని పోసి విద్యుత్ సరఫరాను వినియోగదారులకు అందిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారి అబ్దుల్ ఆసిఫ్ తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని యజ్ఞ నారాయణపురం, చెన్నూరు, పెద్ద కొరుకొండి, వెన్నవల్లి ,చిన్న కొరుకొండి, మర్లపాడు, టి వెంకటాపురం, అదే విధంగా బత్తులపల్లి, కప్పల బంధం, పేరువంచ, తదితర గ్రామాలలో నియంత్రికల వద్ద హెచ్చుతగ్గుల విద్యుత్తును అదుపులో ఉంచుకునేందుకు వేసవిలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారి మహేంద్ర కుమార్ తెలిపారు. ప్రతిరోజు కొన్ని గ్రామాలలో సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పెద్ద కొరుకొండి ,కల్లూరు, విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. భూమి సారవంతంగా ఉండి నేల తడిగా చేస్తున్నామని ఆ సమయంలో విద్యుత్ సరఫరా కు ఎలాంటి ఇబ్బంది ఉండదు అని పేర్కొన్నారు. మార్చి ఏప్రిల్, మే మూడు నెలల పాటు ఈ కార్యక్రమాన్ని నియంత్రికల వద్ద ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. సమీపంలోని ప్రజల సహకారం గ్రామపంచాయతీ సర్పంచుల సహకారం తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు వివరించారు.



విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా నిరంతరం అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాకు హెచ్చుతగ్గులు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

## పినపాక పాలకవర్గ సభ్యులకు సర్టిఫికేట్లు పంపిణీ

**తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** గ్రామపంచాయితీ వార్డు సభ్యుల శిక్షణా ముగింపు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పినపాక పాలకవర్గ సభ్యులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ మేరకు సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, ఎంపిఓ సురేష్‌బాబు, కాపా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి...

**- వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు మరియు మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడినట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించబడుతుందని చెప్పారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ రికార్డులను రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయడం ద్వారా ఎటువంటి కొత్త చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రభుత్వ రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ది పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా మరియు ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని, లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి...

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లి ఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# పెద్దమ్మగుడిలో భక్తుల రద్దీ

**పాల్వంచ టౌన్ ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** కేశవాపురం-జగన్నాథపురం గ్రామ పరిధిలోని కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం భక్తుల రద్దీ అధికంగా కనిపించింది.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అభిషేకాలు, అన్నప్రాశనలు, వాహనపూజలు నిర్వహించగా, భక్తులకు ఉచిత ప్రసాదం,నీటి వసతి ఏర్పాటు చేశారు.ఇక ఈ నెల 27న మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానంలో ఫంక్షన్ హాల్స్, షాపులు, పూల విక్రయ హక్కులు, ఫోటో సేవలు మరియు 4500 చీరల అమ్మకానికి సీల్డ్ టెండర్‌కమ్‌బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.



# సంబురంగా పువ్వాడ జన్మదిన వేడుకలు..

**- "భీమా" ఆధ్వర్యంలో అన్నదానం...**

**- నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది**

**- మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భీమా శ్రీధర్**



అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న కాపు సీతాలక్ష్మి , భీమా శ్రీధర్



భీమా శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



**కొత్తగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. సంబరంగా వేడుక జరిగాయి. కొత్తగూడెం రైల్వేస్టేషన్లో మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భీమా శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెంలో బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే శక్తి ఎవరికి లేదని స్పష్టం చేసారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పులతో, అలవి కాని హామీలతో జనం విసుగు చెందారని, మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తున్నాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాధవత్ శాంతి, మాదాసు పద్మ, డీకొండ సునీత, కార్పొరేటర్ భీమా శ్రీవల్లి, సాగర్,మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ భండారి, అంబుల వేణు, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, ఎండి రఫీ, గోపి, కాసుల కిరణ్, పాషా, మద్దెల సుధీర్, జూలూరి రాజేష్, వేమూరి శివ, బి. శ్రీను బొందుగుల శ్రీధర్, అహ్మద్, సాగర్, కరాటే శ్రీనివాస్, సునీల్, గంగాధర్, ఉప సర్పంచ్ దుర్గేష్, రమేష్ గౌడ్, చుంచుపల్లి మండల సర్పంచ్లు శ్రీకాంత్, బలరాం, కన్ని, సుజాత నగర్ నాయకులు జగన్ తో పాటుగా పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్నందుకే దుష్ప్రచారం

**- నాపై ఆరోపణలు అవాస్తవం**

**- నాగారం సర్పంచ్ స్వప్న**

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పాల్వంచ మండలం నాగారం గ్రామ సర్పంచ్ ధారావత్ స్వప్న తనపై వచ్చిన ఆరోపణలను పూర్తిగా ఖండించారు.అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.గత ఆదివారం తెలంగాణ ప్రభుత్వ ఇసుక విధానానికి విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంబంధిత వ్యక్తి దుర్భాషలాడడంతో పాటు తన భర్తపై దాడి చేసినట్లు చెప్పారు. అనంతరం పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు.అక్రమ ఇసుక రవాణా కారణంగా గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయం నష్టపోతుందని,ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను నిల్వచేసి రాత్రివేళల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఒక్క ట్రాక్టర్‌కు ..4,000-..5,000 వరకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.ఈ ఘటనలో పట్టుబడ్డ వ్యక్తి ఆధారాలు లేకుండా తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడని,ఇది తన పరువుకు భంగం కలిగించిందని స్వప్న తెలిపారు.అక్రమ ఇసుక వ్యాపారం చేసే వ్యక్తుల ఆరోపణలు హాస్యాస్పదమని పేర్కొన్నారు.నాగారం గ్రామంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంతో పాటు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,ఎస్పీని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు ప్రజాసేవకే అంకితం కావాలి: కొత్వాల

**పాల్వంచ టౌన్ , ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజాసేవకే అంకితం కావాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పేర్కొన్నారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 33వ వార్డు శేఖరం బంజరకు నూతనంగా కార్పొరేటర్‌గా ఎన్నికైన బానోత్ బాలూ నాయక్‌కు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాలతో పాటు పలువురు నాయకులు బాలూ నాయక్ దంపతులను శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు.సన్మాన సభలో కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ మున్సిపాలిటీకి గత 26 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో ప్రజా సమస్యలు పేరుకుపోయాయని తెలిపారు. నూతన కార్పొరేటర్లు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎన్ఎండీసీ కార్మిక నేతగా బాలూ నాయక్ పనిచేసి కార్మికుల సమస్యలు పరిష్కరించారని, కార్పొరేటర్‌గా ఆయన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, సీనియర్ నాయకులు వై వెంకటేశ్వర్లు, దోర్నాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# "సర్వజ్ఞ"లో ఘనంగా "లిటిల్ స్టార్స్" గ్రాడ్యుయేషన్ డే





**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఖమ్మం వీడీవోస్ సర్వజ్ఞ స్కూల్‌లో ప్రీప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది ముఖ్య అతిథులుగా, ఖమ్మం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి పి. సంధ్యరాణి విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వీరితో పాటు సర్వజ్ఞ విద్యా సంస్థల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ ,డైరెక్టర్ నీలిమ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం పి. సంధ్యరాణి.. మాట్లాడుతూ అమెరికా ఇండియా విద్యా విధానాల మధ్య తేడాలను వివరించారు. విద్యార్థులు స్వయం ప్రతిపత్తితో ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. చదువే అతిపెద్ద ఆస్తి అని, చిన్న వయస్సు నుండే సరైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని తెలిపారు. సర్వజ్ఞ స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని, ఉత్తమమైన విద్యను అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోడైరెక్టర్ ఆర్. వి. నీలిమ , ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు తొలగించాలి

**- జెవివి విద్యా సదస్సులో వక్తల డిమాండ్**

**- కామన్ స్కూల్ విదానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదన**



**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:** ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా తొలగించాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసదస్సు డిమాండ్ చేసింది. ఖమ్మంలోని డిపిఆర్‌సి భవన్‌లో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన విద్యాసదస్సులో ఎన్ఈపి2020 ఉన్నత విద్యతీరుతెన్నులు అంశంపై ప్రముఖ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం, ఎన్‌సిఎఫ్ 2023పాఠ్యాంశాల్లో మార్పులు అంశంపై విశ్రాంత ఆచార్యులు కోయ కోటేశ్వరరావు, తెలంగాణ పాఠశాల విద్యసవాళ్లు అనే అంశంపై సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎడమ శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. విశ్వవిద్యాలయాలే స్వయంగా నిధులు సమకూర్చుకుని నడపడం వల్ల వాటిలో కేవలం ధనిక విద్యార్థులు మాత్రమే అభ్యసించగలుగుతారని, ఇది సరైన విధానం కాదని అన్నారు. అలాగే గ్రేడింగ్ సిస్టం ద్వారా డిగ్రీని నాలుగేళ్లు చదువాల్సిన అవసరం ఉండడదని, దీని వల్ల డిగ్రీ చదివే వారి సంఖ్య తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఎన్‌సిఈఆర్‌టి పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతం, పిరియాడిక్ టేబుల్, జెనటిక్స్ వంటి బేసిక్ సైన్స్ పాఠాలు తీసివేయడం, చరిత్రలో మధ్య యుగాల నాటి ముస్లిం చరిత్రను పూర్తిగా తొలగించడం, అశాస్త్రీయమైన అంశాలను, రుజువు కాని అంశాలను చేర్చడం వంటి మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇప్పటికీ దేశంలో 34 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారని, వీరిని అక్షరాస్యులుగా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం లేదని అన్నారు. వాళ్లను అక్షరాస్యులుగా చేయాలంటే 1990లో ప్రజల భాగస్వామ్యంతో అక్షరాస్యతా ఉద్యమాన్ని నడిపినట్లుగా ఇప్పుడూ నిర్వహించాలన్నారు. ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్ పిల్లల మనోవికోసాన్ని పెంచేలా ఉండాలే తప్ప చదువు అనే అంశాన్ని ఆ స్థాయిలో ఉంచువద్దని సూచించారు. ఇంటర్ స్థాయిలో పోటీ తత్వం వల్ల స్పర్ధలు పెరిగి ఒకరినొకరిపై ద్వేష భావం పెరిగే అవకాశాలుంటాయని, ప్రేమతత్వం లేకుండా పోతుందని అన్నారు.విద్యాసదస్సు ప్రతిపాదనలు ःవిద్యాసదస్సులో ప్రతిపాదనలు చేశారు. బాల్య దశ నుండి ఉన్నత విద్య వరకు అందరికీ ఉచితనాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలి. విద్యలో ప్రవేయివేటీకరణవ్యాపారీకరణ నిలిపివేయాలి. జిడిపిలో కనీసం 6 శాతం నిధులు కేటాయించాలి. కేంద్రీకరణను ప్రోత్సహించే ఎన్ఈపి2020 రద్దు చేసి రాష్ట్రాల హక్కులను పరిరక్షించాలి. ఎన్‌సిఈఆర్‌టి పాఠ్య పుస్తకాలను స్వతంత్ర్యంగా ఉన్న విద్యావేత్తల ద్వారా తిరిగి రాయించాలి. ఉపాధ్యాయుల నియామకాలను పెంచడం, ఉపాధ్యాయులపై పడుతున్న అదనపు భారం తగ్గించాలి. సమాజ ఆధారిత అక్షరాస్యతా కార్యక్రమాలను చేపట్టాలి. ఉన్నత విద్యపరిశోధనల నిధుల నియంత్రణ వ్యవస్థ మార్చి రాష్ట్రాలకు ఎక్కువ పాత్ర ఇవ్వడం, సమానత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక సమాఖ్య సూత్రాలపై ఆధారపడిన ప్రజానుకూల విద్యావిధానం ప్రవేశపెట్టాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని సదస్సు ప్రతిపాదించింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా సమన్వయ కర్తగా వ్యవహించిన సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు శివన్నారాయణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎల్‌వి రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణశ్రీ, జెవివి గౌరవ అధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావుపాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు షాప్‌లు కేటాయింపు పత్రాలను అందజేసిన యుగేందర్, మేయర్ నీరజ



**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో 46,47 లో డివిజన్లకు సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్ ని కోల్పోయిన చిరు వ్యాపారులకు నూతనంగా 2 కోట్లతో నిర్మించిన 66 నూతన షాప్స్ కు సంబందించిన పత్రాలను ఆదివారం క్యాంపు కార్యాలయంలో వ్యాపారులకు తుమ్మల యుగంధఆర్ ,ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ లు అందజేశారు.వ్యాపారం చేసుకుని రోజు జీవనం సాగించే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపారు,దీంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యుతుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన మాట ప్రకారం అతి కొద్దికాలంలోనే చేసి చూపించారని చిరు వ్యాపారులు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు, తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల సారధ్యంలో ఖమ్మం నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని,దానిలో భాగంగానే కేబుల్ బ్రిడ్జి నిర్మాణం,వరదలు నుండి ప్రజలను కాపాడం కోసం మున్నేరు రిటైలింగ్ వాల్ నిర్మాణం,ఖిల్లా రూప్ వే,ఖమ్మం నూతన వ్యవసాయ మార్కెట్ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఖమ్మం నగరాన్ని నెం 1 సిటీగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు, మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నేతృత్వంలో అన్ని విధాలుగా ఖమ్మం అభివృద్ధి చెందుతున్నది అభిప్రాయపడ్డారు, లబ్ధిదారులు మాట్లాడుతూ ఎంతో మంది మమల్ని భయ భ్రాంతులకు గురి చేసి,ఇది సాధ్యం కాదన్నారు,కానీ యుగంధర్ మా విషయంలో చాలా చొరవ తీసుకొని వేగంవంతం చేశారని తెలిపారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హనుమంతరావు ,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి కాంగ్రెస్ పార్టీ నాయకులుసతీష్ మహమ్మద్అశ్రీఫ్ తదితరులు పాల్గొన్నారు.




# ట్యాబ్ మును ఫుడ్ ఫెస్టివల్‌లో భద్రగిరి మార్ట్ స్టాల్ ఏర్పాటు

**- ఐటిడిఏ జిసిసి మేనేజర్ జయరాజ్**



**భద్రాచలం,ప్రభాతవార్త :** సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుకొని జీవనోపాధి పొందుతున్న ఎస్ హెచ్ జి మహిళా గ్రూపులు మరియు ఇతర ప్రైవేట్ సంస్థలు వారు తయారు చేస్తున్న ఇతర ఆహార పదార్థాలను ప్రాచుర్యంలో కి తేవడానికి ట్యాబ్ మును ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుడ్ ఫెస్టివల్ లో ఐటీడీఏ పీవో బి రాహుల్ ఆదేశాల మేరకు భద్రగిరి మార్ట్ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ జిసిసి మేనేజర్ జయరాజ్ అన్నారు. ఆదివారం సాయంత్రం కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ మేళాలో భద్రగిరి మార్ట్ లోని ఆర్గానిక్ నిత్యవసర సరుకులు, మిల్లెట్ బిస్కెట్లు, జిసిసి ఉత్పత్తులు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు తయారుచేసిన ఇతర ఆహార పదార్థాలు ఫుడ్ ఫెస్టివల్ తిలకించడానికి వచ్చిన ప్రజలు వారికి ఇష్టమైన ఆర్గానిక్ మరియు మిల్లెట్ కు సంబంధించిన నిత్యవసర సరుకులతో పాటు ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, జిసిసి ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జిసిసి మేనేజర్ వెంకటేశ్వరరావు, భద్రగిరి మార్ట్ భద్రాచలం సిబ్బంది ఝాన్సీ లక్షి ్ర, శశికళ, శివరాం, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ పుట్టిన రోజు వేడుకలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ హాజరయ్యారు. పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షి ంచారు. ప్రజా సేవలో, ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన పనిచేయాలని కోరుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, యదళ్లపల్లి వీరభద్రం, దుద్దుకూరి కృష్ణప్రసాద్, సాయిల నాగేశ్వరరావు, తాళ్లూరి రామారావు, పురస్తపురవు రామకృష్ణ, బానోతు హనుమంతరావు, బండారి వెంకయ్య, లకావత్ గణేష్, బానోత్ రవి, ఈసాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వనదేవతలను దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం







**- అత్యంత భక్తి శ్రద్ధలతో తల్లులకు ప్రత్యేక పూజలు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19 :**
ములుగు జిల్లా మేడారం లోని శ్రీ సమ్మక్క, సారలమ్మలను ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వనదేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీర్వాదాలు అందుకున్నారు. పినపాక నియోజకవర్గం ప్రజల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని కోరుకున్నట్లు పినపాక నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- వనదేవతలను దర్శించుకున్న మంత్రులు**

రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలు ఆదివారం ములుగు జిల్లా మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనదేవతలకు మొక్కులు చెల్లించుకుని రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే,తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, పినపాక నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమరశీల పోరాటాలు

**- ఈ నెల 23,24,25 తేదీల్లో రైతు సంఘం రాష్ట్ర మహాసభలు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**




**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**
రైతాంగ సమస్యలపై నికరంగా నిలబడి పోరాటాలు చేస్తామని, వ్యవసాయ రంగాన్ని రక్షి ంచడానికి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23, 24, 25 తేదీలలో కొత్తగూడెం పట్టణం లో జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. ఆయన ఆదివారం స్థానిక శ్రామిక భవనంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం మొదటిసారి జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను ఆదరించాలని జిల్లా రైతులను కోరారు. ఈ నెల 23వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో ఉదయం 10 గంటలకు 4000 మందితో ప్రారంభ సభ ఉంటుందన్నారు సభాధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు ,ఏఐకేఎస్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ ధావలే, విజ్జు కృష్ణన్ మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారన్నారు. మూడు రోజులపాటు జరిగే మహాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా 800 మంది రైతు ప్రతినిధులు పాల్గొంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్, సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు కొడిశాల రాములు, మండల కార్య దర్శి వర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు, పిట్టల నాగమణి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సంకినేని వెంకటరావు, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆటో యూనియన్ నూతన కమిటి ఎన్నిక

**- అధ్యక్షునిగా అన్నం రమేష్**



**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**
మండల పరిధిలోని జానంపేట గ్రామంలో ఆదివారం ఏఐటీయుసి ఆటో యూనియన్ నూతన కమిటి ఎన్నికొన్నారు. ఏఐటీయుసి ఆటో యూనియన్ రిజిస్ట్రేషన్ 96 నూతన అధ్యక్షుడిగా అన్నం రమేష్ నీ ఎన్నుకోన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ జానంపేటలో ఆటో యూనియన్ పాత కమిటీ కొనసాగుతుంది అని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని, కిరాయిలు దొరకక ఆటోలు అమ్ముకుంటూ రోజు కూలికి పోయే దుస్థితి వచ్చిందని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఆటో కిరాయిలు లేక అప్పుల పాలై ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ఈఎంఐలు కట్టలేని స్థితిలో ఆటో డ్రైవర్ లు ఉన్నారన్నారు. ఆటో తోలుకొని కుటుంబాన్ని పోషించుకునే తమకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కుటుంబ పోషణ భారంగా ఉందని అన్నారు. నిరుద్యోగులైన తమకు సరైన ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటి ఎన్నిక

**- అధ్యక్షునిగా తోగటి కుమార్**



**పినపాక ప్రభాతవార్త,ఏప్రిల్ 19:** మండల పరిధిలోని జానంపేట లో ఆదివారం ఆటో డ్రైవర్ లు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆటో యూనియన్ నూతన కమిటి ఎన్నిక నిర్వహించారు. ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా తోగటి కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ జానంపేటలో ఆటో యూనియన్ పాత కమిటీ కాలపరిమితి ముగిసినందున ఎన్నికల్లో నూతన కార్యవర్గంను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని, కిరాయిలు దొరకక ఆటోలు అమ్ముకుంటూ రోజు కూలికి పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఆటో కిరాయిలు లేక అప్పుల పాలై ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ఈఎంఐలు కట్టాలని, ఆటో కిస్తీలు కట్టకపోతే ఫైనాన్స్ వ్యాపారస్తులు ఆటోలు గుంజుకపోతున్నారని, వారి వేధింపులు అరికట్టాలన్నారు. ఆటో తోలుకుంటూ ఉన్న వారందరికీ సరైన ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రోడ్డుపై ప్రజలు ఆటో ఎక్కుతున్న సందర్భంలో పోలీసులు ఫొటోలు తీసి అదనపు చలానాలు వేస్తు ఆటో డ్రైవర్ల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కావుల రమేష్, కార్యదర్శి వట్టం నాగరాజు, జాయింట్ కార్యదర్శి పూణెం కళ్యాణ్, ప్రచార కార్యదర్శి ఎస్కె రహీం, సతీష్ ,కోర్స రాము, సుతారపు మున్న, గౌరవ అధ్యక్షులు అక్కిరెడ్డి శంకర్, గుండం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి మాజీ కార్మికుల సేవలు ప్రశంసనీయం

**- మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**



సింగరేణి మాజీ కార్మికుల ఔదార్యం ప్రశంసనీయం అని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జిఎం శ్రీ దుర్గం రామచందర్ అన్నారు. ఆయన ఆదివారం సంతోషనగర్ శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో మణుగూరు ఏరియా మాజీ సింగరేణి కార్మికులు చింతల కొమరయ్య, రెండు క్వింటాళ్ల బియ్యం నిత్యవసర వస్తువులు, కొడుకుల సత్యనారాయణ (అనకాపల్లి) యాభై కిలోల బియ్యం సహ పంక్తి భోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, మణుగూరు ఏరియాలో సామాజిక కార్యక్రమాలు అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు, చెవిటి మూగ పాఠశాలలు, సమీప గ్రామాల్లో నిరుపేదలకు సహాయ సహకారాలు ఇలా ప్రతి కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల ఆర్థిక సహకారంతో కూడుకున్న ముద్ర ఉంటుందని మణుగూరు ఏరియాకు గర్వకారణం అని ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో అభినందనీయమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు చింతల కొమరయ్య కొడుకుల సత్యనారాయణ, సర్వే ఆఫీసర్ షేక్ సర్వర్ నబి, లతో పాటు కార్యక్రమం సమన్వయకర్త సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్, పి జాన్, పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా హిందూ సమ్మేళనం

**మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 19:**




మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో శనివారంరాత్రి హిందూ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలుత మణుగూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి హిందూ సమ్మేళనం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా అప్పాల ప్రసాద్, పెద్దాడ ఆశాలత, శివనాగస్వామి లు హాజరై మాట్లాడారు. మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలిరాగ అన్ని ఏర్పాట్లు హిందూ సమ్మేళనం ఉత్సవం నిర్వాకులు కల్పించారు. ఈ ఉత్సవానికి తరలివచ్చిన ప్రజలకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందజేశారు., తొలుత పెద్ద ఎత్తున నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు నెట్టెం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి భోగే చందర్ రావు, కార్యదర్శి యలమాటి పూర్ణచంద్రరావు, సంఘం సభ్యులు బొజ్జనాగేశ్వరరావు, కోశాధికారిఉదయ్ కిరణ్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రైతు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని టియుసిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందులోని విజ్ఞాన భవనంలో టియుసిఐ ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు మాట్లాడుతూ మే 11, 12, 13 తేదీల్లో ఇల్లందులో జరగనున్న రైతు జాతీయ మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత రైతాంగంపైఉందన్నారు. రైతులు, వ్యాపారులు ఆర్థికంగా, నైతికంగా సహకరించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలు రైతాంగానికి హానికరమని విమర్శించారు. గతంలో రైతులు ఐక్యంగా పోరాడి ఆ చట్టాలను వెనక్కు తగ్గించగలిగినా, మళ్లీ అలాంటి ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర, బీమా సౌకర్యాలుకల్పించాలని డిమాండ్ చేశారు. పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, రైతుల భూముల్లోకి ఫారెస్ట్ అధికారులు వెళ్లే చర్యలను తక్షణం నిలిపివేయాలని అన్నారు. ఇల్లందులో



జరిగే మహాసభల కోసం టియుసిఐ కార్మిక సంఘాలు విస్తృత ప్రచారం చేపట్టాలని, తోరణాలు, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, రేస్ బోస్, షేక్ యాకుబ్ షావలి, బొల్ల సీతారాములు, నాయిని కృష్ణ, గురునాథం, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతిపై బదిలీ అవుతున్న కామరాజుకు ఘన సన్మానం

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

ఇల్లందు సింగరేణి ఏరియాలో జమ్మేదారుగా విధులు నిర్వహించి, కొత్తగూడెం సింగరేణి ఏరియాకు జూనియర్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది బదిలీ అవుతున్న కామరాజును సింగరేణి సెక్యూరిటీ గార్డులు, యూనియన్ నాయకులు, సింగరేణి కార్మికులు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య మాట్లాడుతూ కామరాజు జామ్మె దారుగా సింగరేణి సెక్యూరిటీ గార్డు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులను సమ్మెలీతం చేసుకొని సింగరేణి పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించార న్నారు. ఉద్యోగులతో సౌహార్ధంగా ప్రవర్తించిన తీరు, ఆయన మంచితనమే ఉన్నతాధికారులను మెప్పించి ఈ పదోన్నతిని అందించినదని అభిప్రాయపడ్డారు. 1992 నుండి సింగరేణి లో వివిధ ఉద్యోగాలను చేస్తూ సింగరేణి అభివృద్ధికి సహకరించారన్నారు.



రానున్న రోజులలో కామరాజు మరెన్నో ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే. సారయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఐ ఎన్ టి యు సి నాయకులు జి వెంకటేశ్వర్లు, లింగాల జగన్నాథం, 22 వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, కాంగ్రెస్ నాయకులు రాయల్ మున్న, సింగరేణి అధికారులు అంజిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మినీ ప్లీనరీకి బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

**టేకులపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**

ఖమ్మంలో జరగబోయే భారతీయ రాష్ట్ర సమితి పార్టీ మినీ ప్లీనరీకి టేకులపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వరప్రసాద్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్ రావు, భూక్య దళ్ సింగ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ హాలో



గ్రామపంచాయతీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు ఏరియా హాస్పిటల్‌లో అద్భుతం

**- ప్రాణం లేని శిశువుకు ప్రాణం పోసిన వైద్యుడు**

**ఇల్లందు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా హాస్పిటల్‌లో ఒక పసిగుడ్డుకు పునర్జన్మ లభించింది. కేవలం 3 నెలల వయసు గల మగ శిశువు ఎటువంటి హృదయ స్పందన, శ్వాస లేకుండా అత్యంత క్లిష్ట స్థితిలో ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ డాక్టర్ అజ్మీరా భగత్ సింగ్, వైద్య బృందం తక్షణమే అత్యవసర చికిత్స ను ప్రారంభించారు. వెంటనే సిపిఆర్ ద్వారా ప్రాణవాయువును అందించారు. గుండె స్పందనను పునరుద్ధరించడానికి 3 డోసుల అడ్రినలిన్ అందించారు. వైద్యుల కృషితో శిశువు గుండె తిరిగి కొట్టుకోవడం ప్రారంభమైంది. శిశువు ఆరోగ్యం నిలకడగా ఉండడానికి



తదుపరి చర్యలు చేపట్టారు. అదేవిదంగా శ్వాస ఇబ్బంది లేకుండా 3.5 ఈటి ట్యూబ్ వేసి ఏయంబియు బ్యాగ్ ద్వారా సాయం అందించారు. పసి కందు రక్త ప్రసరణ మెరుగుపరచడానికి డోపమైన్, డోబుటమైన్ మందులు వేయడం ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్స్‌లో సిరంజి పంప్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ, శిశువును సురక్షితంగా చేర్చారు. డాక్టర్ అజ్మీరా భగత్ సింగ్, వారి నర్సింగ్ బృందం ప్రదర్శించిన సమయస్ఫూర్తి, అంకితభావం ఒక నిండు ప్రాణాన్ని కాపాడాయి. మృత్యువు అంచున ఉన్న శిశువుకు ప్రాణం పోసిన ఇల్లందు ఏరియా హాస్పిటల్ బృందాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండెల రాజు, డిసిహెచ్ఎస్ డాక్టర్ జి రవి బాబు, ఇల్లందు వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ జి హర్షవర్ధన్, ఆర్ యంఒ డాక్టర్ రామ్ నివాస్, వైద్యులు, పుర ప్రముఖులు అభినందించారు.

# యువత భవిష్యత్తుకు ధనియాలపాడు ఆదర్శంగా

**- నాటు సారాయి తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం**




**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

యువత భవిష్యత్తును కాపాడేందుకు ఇల్లందు మండలం ధనియాలపాడు గ్రామ పంచాయతీ సంచలన నిర్ణయం తీసుకుంది. గ్రామంలో నాటు సారాయి తయారీ, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు అమలు చేయాలని నిర్ణయించింది. గ్రామ సర్పంచ్ సనప సావిత్రి వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన పంచాయతీ సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం ఆమోదించారు. గ్రామంలో ఎవరైనా నాటు సారాయి తయారీలేదావిక్రయాల్లో పాల్గొంటూ పట్టుబడితే, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా పోలీసు కేసులు నమోదు చేయడం, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా, నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రభుత్వం అందిస్తున్న రేషన్, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలను కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామంలో మద్యం ప్రభావం వల్ల యువత దారి తప్పుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలుపుతూ, సారాయి తయారీని పూర్తిగా నిర్మూలించేందుకు సహకరించాలని కోరారు. సారాయి తయారీ లేదా విక్రయాలపై సమాచారం అందించే వ్యక్తుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పంచాయతీ అధికారులు హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం గ్రామంలో చర్చనీయాంశంగా మారగా, యువత భవిష్యత్తు కోసం తీసుకున్న ఈ కఠిన చర్యలకు పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్‌లో హెల్మెట్‌ల పంపిణీ

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 19;**



ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గత పది రోజులుగా చేస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగ్రాం కు స్పందించిన మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురు కృష్ణ స్వచ్ఛందంగా స్పందించి ఆదివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో ప్రజలకు, అందుబాటులో ఉన్న పాత్రికేయులకు స్థానిక సిఐ జి అశోక్ రెడ్డి చేతుల మీదుగా హెల్మెట్ లు అందించారు. ఈ సందర్భంగా గురుకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారవేత్త శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన డ్రైనేజీ పూడిక పనులు ప్రారంభంప్రజలు సహకారం అందించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

*వైరా టౌన్ ఏప్రిల్ 19 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ సమస్యకు సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా, వైస్ చైర్మన్ కట్ల సంతోష్,వార్డు కౌన్సిలర్లు కట్టా కృష్ణార్జునరావు స్వరూప రాణి,మాదినేని సునీత ప్రసాద్, మున్సిపల్ శానిటేషన్ అధికారి వీరన్న తో కలిసి ఠాగూర్ విద్యాలయం సమీపంలోని ప్రధాన డ్రైనేజీ పూడికతీత పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ వైరాలో ప్రధానమైన డ్రైనేజీ ఇది,ఈ డ్రైనేజీకి మున్సిపాలిటీ పరిధిలోని 2,3,4,5,6,9,12,13,14, వార్డులలో నీరు ప్రధానంగా ఈ డ్రైనేజీ నుంచే వెళ్లి సోమవారం నల్లచెరువు వద్ద ఉన్న వాగులో కలవడం జరుగుతూ ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన డ్రైనేజీ ఆక్రమణకు గురి కావడంతో పాటు పూర్తిగా పిచ్చి మొక్కలతో నీరు పోవడానికి అనుకూలంగా లేకుండా ఉన్నదని. ఈ సమస్యను పరిష్కరించాలని ఒక దృఢ సంకల్పంతో కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు మేజర్ డ్రైనేజి పూడిక తీసి ఆక్రముల నుంచి కాపాడి వర్షాలు కురిసినప్పుడు వైరాలోని వర్షపు 12 ,6 వార్డులలో నీరు ప్రవహించకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని ఒక ఆలోచనతో ప్రధాన డ్రైనేజీ లో పూడికతీత పనులను ప్రారంభించడం జరిగింది. ప్రజలు కూడా ఈ పనులకు సహకరించి మునిసిపాలిటీలో ప్రధాన డ్రైనేజీ వల్ల ప్రజలకు వర్షాలు వచ్చినప్పుడు వరద ప్రభావం తలగకుండా ఉండాలని ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. త్వరలోనే ఈ డ్రైనేజి ను పూర్తిస్థాయిలో వాడకలోకి తీసుకురావడం జరుగుతుంది. అదేవిధంగా వరసిద్ధి వినాయకుడి గుడి వద్ద నుండి ఠాగూర్ విద్యాలయం వద్ద వరకు ఉన్న మేజర్ డ్రైనేజీ ని కూడా పూర్తిస్థాయిలో వాడకలోకు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ,మాదినేని దుర్గాప్రసాద్ ,లగడపాటి ప్రభాకర్ రావు, మున్సిపల్ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.



## వైరా లో ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు

*వైరా టౌన్ ఏప్రిల్ 19 (ప్రభాతవార్త)*

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 60వ పుట్టినరోజు వేడుకలను వైరాలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు అప్పాం సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున రావు, వనమా విశ్వేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేయించి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పువ్వాడ అజయ్ కుమార్ నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండి మరోసారి రాష్ట్ర ప్రజలకు జిల్లా ప్రజలకు సేవలు అందించాలని అన్నారు.పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో నడిపారని,మరోసారి ఆ అవకాశాన్ని దేవుడు ఆయనకు అందించాలని కోరారు, ఈ సందర్భంగా పలువురు హ్యాపీ బర్త్డే పువ్వాడ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, మాదినేని దుర్గ ప్రసాద్, కామినేని శ్రీనివాసరావు ,ఏదునూరి శ్రీను ,నూకల వాసు, తిరుపతి శ్రీ,ను, ఆదూరి ప్రేమ్, కారకొండ బోస్, మరికంటి శివ, బత్తుల లింగారావు, గుజ్జర్లపూడి దేవరాజ్, వజినేపల్లి చక్రవర్తి, పూర్ణ కంటి దాసు, ముదిగొండ వెంకటనారాయణ, నల్లగొండ నాని, మడుపల్లి కృష్ణ, విలాసాగరం నరేష్, దానయ్య ,ముదిగొండ పుల్లయ్య ,యండ్రాతి గోపాలరావు, బొడ్డు రామకృష్ణా,బండారు శ్రీనివాసరావు, ముదిగొండ పుల్లయ్య ,పణితి శాంతయ్య, షేక్ సైదా, ఏలూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## దళిత రత్న అవార్డు గ్రహీత కనకపుడి వీరస్వామి కి ఘన సన్మానం

### వీరస్వామి సేవలు అభినందనీయం ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్, షేక్ ఖాజా

*కామేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన కనకపుడి వీరస్వామిని ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్, సామాజిక సేవకులు షేక్ ఖాజా ఆదివారం శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు.హైదరాబాద్ రవీంద్రభారతిలో పం డుగ వాతావరణం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కనకపుడి వీరస్వామి కి ప్రభుత్వ ఉత్సవాల కమిటీ చైర్మన్ సుద ర్శన్, కో కన్వీనర్ శివకుమార్,తెలంగాణ మాదిగ హక్కుల వ్యవస్థాపకులు,తెలం గాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహె ర్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివా స్ అవార్డు అందజేశారు.సమాజంలో బ డుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ని రంతరం కృషి చేస్తూ వారి సమస్యల పరి ష్కారానికి అంకితభావంతో సేవలందిస్తు న్నందుకు కనకపుడి వీరస్వామి కి అవా ర్డు ప్రధానం చేయడం జరిగింది.ఈ నేప థ్యంలో అవార్డు గ్రహీత వీరస్వామిని స న్మానించి వారి సేవలను అభినందించ డం జరిగింది.మునుముందు మరింతగా సేవలందించి అందరికీ ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు.స్వీట్స్ పంపిణీ చేసి శుభా కాంక్షలు తెలిపారు.ఘనంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో ముచ్చర్ల కాలనీవాసులు కనకపూడి సునీ త, కొండపల్లి వెంకటలక్షి మ్మ, తడికమల్ల బాబు, తడికమల్ల నాగులు,కొండపల్లి మ ధు,కడారి శాంతమ్మ,తడికమల్ల మరియ మ్మ,స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీలో సిమెంట్ బల్లలు ఏర్పాటు

### పంచాయతీ అభివృద్ధి లక్ష్యంమోలిక వసతుల కల్పనే ఎజెండా

### గ్రామపంచాయతీ సర్పంచ్ రంజిత్

*కారేపల్లి ఏప్రిల్ 19 ప్రభాత వార్త*

పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని పంచాయతీలో మోలిక వసతుల కల్పన ఎజెండాగా పాలకవర్గం అభివృద్ధి పనులు చేపడుతుందని గాదెపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గాదేపాడు గ్రామపంచాయతీలో 60వేల రూపాయల వ్యయంతో వార్డుకు రెండు బల్లలు చొప్పున సర్పంచ్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్న అన్నారు. పారిశుధ్య పనులు నిర్వహించే గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నట్టు తెలిపారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇటీవల పంచాయతీలో ఎమ్మెల్యే పర్యటన విజయవంతమైందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని అన్నారు. వేసవికాలంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వార్డుల వార్డుల వారీగా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన అరెం రవి, ఫత్తే మహమ్మద్

*కామేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబ ర్ గా నియమితులైన కామేపల్లి మండ లం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన అరెం రవి, జిల్లా కార్యదర్శిగా నియమితు లైన షేక్ ఫత్తే మహమ్మద్ ఆదివారం టి పిసిసి అధ్యక్షులు



మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా కాంగ్రెస్ కమిటీలో స్థానం కల్పించినందు కు కృతజ్ఞతలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు.మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య,ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మాజీ సొసైటీ వై స్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్, ఇ ల్లందు ఏఎంసీ డైరెక్టర్ జి.గబ్రు నాయక్, ఏపూరి మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## సూర్యోదయ సామాజిక సేవా సంఘం ఆర్థిక సాయం

*కొణిజర్ల ఏప్రిల్ 19ప్రభాత వార్త :*

పేద ప్రజలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయానికి తోడుగా స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి పేదలను ఆదుకోవడం అభినందనీయమని స్థానిక గుబ్బగుర్తి గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతి పేర్కొన్నారు. మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామంలో సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తున్న సూర్యోదయ స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థ తన ఉదారతను చాటుకుంది. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబానికి ఇటీవల మృతి చెందిన రెండు కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించింది. గ్రామానికి చెందిన బలమాల రమేష్ ఉషారాణి దంపతులకు రూ 20 వేలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షేక్ సలీం కుటుంబానికి రూ25 వేలు అనారోగ్యంతో మృతి చెందిన రామలక్షి మ్మ కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ఆర్థిక సాయాన్ని ఆదివారం సర్పంచ్ ప్రశాంతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తున్న సూర్యోదయ సామాజిక సేవా సంఘాన్ని అభినందించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు కొండబోయిన వెంకట నరసయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోకున్నప్పుడే జన్మ సార్థకం అవుతుందన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు తమ సంఘం ఎల్లవేళలా ముందు ఉంటుందన్నారు. సంస్థ ఉపాధ్యక్షులు గోరపూడి బిక్షం బాబు జనరల్ సెక్రటరీ ఢీరీ జానీ కోశాధికారి చేకూరి మురళి తదితరులు తమ వంతు సహకారాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోళ్ళ యుగేందర్, మాజీ సర్పంచ్ నల్లపు ప్రసాద్ బాబులాల్ వార్డు సభ్యులు సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సంఘ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.



# పడకేసిన అంగన్వాడీ కేంద్రాలు..

**- వసూళ్లకు తెర లేపిన సూపర్వైజర్....**

**- అస్తవ్యస్తంగా గంగారం సెక్టార్...**

**- చిరుద్యోగులను పీడిస్తున్న సూపర్వైజర్....**

**- కలెక్టర్ గారు పరిశీలించి చక్కదిద్దండి....**

**సత్తుపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

కంచె చేను మేసిన చందంగా కేంద్రాలు పర్యవేక్షించాల్సిన అధికారిని కాసులకు కక్కుర్తి పడటంతో కేంద్రాల పరిస్థితి అద్వానంగా ఉందని గ్రామస్తుల నుంచి ఆరోపణ లు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు, ఎంతో విలువైన పోషకాహార పదార్థాలనుఅందిస్తున్నప్పటికీ అట్టి ఆహార పదార్థాలు అర్హులైన తల్లులకు పిల్లలకు అందించడంలో విఫలం అవుతున్నారని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గంగారం సర్కిల్ లో 24 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. కేంద్రాలు ప్రతి నెల సంబంధిత సూపర్వైజర్ పరిశీలించి ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు, అందిస్తున్న ఎంతో విలువైన పోషకాహార పదార్థాలు సక్రమంగా అందేలా పర్యవేక్షించి చూడాల్సిన సూపర్వైజర్ కాసులకు కక్కుర్తి పడి చుట్టపు చూపుగా వచ్చి వెళ్ళటంతో అట్టి కేంద్రాలు చతికిలపడ్డాయని గ్రామస్తుల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. కేంద్రాలకు వచ్చే కోడిగుడ్లు సైతం ఒక్కొక్క అట్ట 30 గుడ్లది కేజీన్నర బరువు ఉండాల్సింది చిన్న చిన్న గుడ్లు రావడం వల్ల కేజీ లోపే అట్ట ఉంటుందని ఆరోపణలు లేకపోలేదు. కోడిగుడ్లు, పిల్లలకి, తల్లులకు, ప్రతిరోజు అందించాల్సి ఉండగా వీటితోపాటు, సన్న బియ్యం తోమధ్యాహ్నం భోజనం కేంద్రాల్లో అందించాల్సి ఉంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ పోషక ఆహార పదార్థాలలో ఎంతో విలువైన పోషకాలు ఉండటంవల్ల తల్లులు పిల్లలు ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రభుత్వ ఆలోచన. ఇట్టి బృహత్తరమైన పోషక విలువలుకల ఆహార పదార్థాలు సక్రమంగా అందుతున్నాయో లేదో పర్యవేక్షించాల్సిన అధికారిని నెలవారి కాసులకు కక్కుర్తి పడి తెర లేపడంతో కేంద్రాల మనుగడ ప్రశ్నార్ధకంగా ఉందనిఆరోపణలువస్తున్నాయి.



**- సెక్టార్ మీటింగ్‌లో వసూళ్ల పర్వం...**

ప్రాజెక్టు పరిధిలోని గంగారం సర్కిల్లో ప్రతినెల జరిగే సెక్టార్ మీటింగ్లో సూపర్వైజర్ ఒక్కొక్క టీచర్ నుంచి 300 నుండి 500 రూపాయలు వరకు వసూళ్లకు శ్రీకారం చుట్టిందని టీచర్ల నుంచి ఆరోపణ లు లేకపోలేదు. ఈ వసూళ్ల పర్వం గత కొన్ని నెలలనుంచిజరుగుతున్నప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం విచిత్రంగా ఉందని గ్రామస్తుల నుంచిఆరోపణలువినిపిస్తున్నాయి. వసూళ్లకు తెరలేపిన సూపర్వైజర్ పై విచారణ జరిపి కేంద్రాలు సక్రమంగా నడిచేసినట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వారిని గ్రామస్తులుకోరుకుంటున్నారు.ప్రాజెక్టులోని మరిన్ని వివరాలు రేపటి సంచికలో అందించనున్నాం.

**- సూపర్వైజర్ వివరణ...**

సర్కిల్లో టీచర్ల వద్ద డబ్బులు వసూళ్లుచేస్తున్న విషయం సర్కిల్ సూపర్వైజర్ గంగాజలంను ప్రభాతవార్త ఆదివారం అడగ్గా తనకు ఎలాంటి సంబంధం లేదని ఒక్క రూపాయి కూడా టీచర్లు దగ్గర వసూలు చేయడం లేదని అన్నారు.

**- ఐసిడిఎస్ పిఓ వివరణ...**

గంగారంసర్కిల్ సూపర్వైజర్ గంగాజలం టీచర్ల వద్ద ప్రతి నెల డబ్బులు వసూలు చేస్తున్న విషయం ప్రాజెక్ట్ అధికారిని మెహరీనిషాబేగం ను ఆదివారం ప్రభాతవార్త అడగ్గా తన దృష్టికి రాలేదని పరిశీలిస్తామని అన్నారు. చిన్న చిన్న కోడిగుడ్లు కేంద్రాలకు సరఫరా అవుతున్నాయని, సంబంధిత కాంట్రాక్టర్ ఎవరని అడగ్గా తనకు తెలియదని వివరణ ఇచ్చారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ వారోత్సవం ప్రారంభం

**సత్తుపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**




సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ వారోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలకు గుడ్డ సంచులు పంపిణీ చేసి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విస్తరణ విభాగం బాధ్యులు మందపాటి ప్రభాకరరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు గోగడ రవికుమార్ మాట్లాడుతూ వారం రోజుల పాటు సత్తుపల్లి పట్టణంలో మొక్కల నాటడం, పర్యావరణ పరిశుభ్రత, కాలుష్య నివారణ, శుభ్రమైన తాగునీటి ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు."సర్వింగ్ నేచర్.. సర్వింగ్ హ్యూమానిటీ" నినాదంతో సర్వీస్ వీక్‌లో భాగంగా ఈ కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. "టుగెదర్ ఫర్ ఏ గ్రీనర్ టుమారో" నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి పట్టణప్రజలుసహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు జగన్మోహన్రావు, ఎంఎస్ఎన్వి రమణ, పెనుగొండ రమేష్, ఎస్కే వలి, పసుపులేటి నాగేశ్వరరావు, మిద్దె శ్రీనివాస్, చింతలపాటి శ్రీనివాస్, రహమద్ భాష, జమాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్....



**సత్తుపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) జన్మదిన సందర్భంగా ఆదివారం ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రధాన రహదారి కి ఆనుకుని ఉన్న బేతుపల్లి గ్రామం వచ్చే పోయే ప్రయాణికులకు వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకి దాహం తీర్చినట్లు ఉంటుందని సర్పంచ్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ చలివేంద్రం వద్ద వేసవి సీజన పూర్తయ్యేంతవరకు ప్రజలకు చల్లటి త్రాగునీరు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ కార్యదర్శి జోగారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు...

**- ధాన్యం కొనుగోలు చేయండి**

**- తెలుగు రైతు బొంతు...**

**సత్తుపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**

అధికారుల హడావుడిగా దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారుతప్ప ధాన్యం కొనటానికి ముందుకు రావడం లేదని ఏంసూరు మండల రైతాంగం గగ్గోలు పెడుతుంది. వేంసూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కాటాలు జరగటం లేదని తెలుగుదేశం పార్టీ అనుబంధ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొంతు భాస్కరరావు, మండల తెలుగు మహిళ నాయకులు విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు . రోజుల తరబడి ఎండబెట్టిన ధాన్యం నిల్వలు ఉన్నా, గోనె సంచులు వచ్చినప్పటికీ కాటాలు వేయకుండా రైతులను



ఇబ్బందులకుగురిచేస్తున్నారని వారు విమర్శించారు. మండలంలో వందల ఎకరాలలో మొక్కజొన్న సాగు నిర్వహించారని, కొనుగోలు కేంద్రం లేక, రైతులు అతి తక్కువ ధరలకే అమ్ముకునే దుస్తిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించి ధాన్యం కాటాలు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకుంటే ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు చేపట్టి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని భాస్కర్ రావు, విజయలక్ష్మి, కోరారు.




## కొనుగోలు కేంద్రాల్లో కాటాలు లేక దళారుల పాలవుతున్న ధాన్యం

**- మిల్లర్లు ఆడింది ఆట పాడింది పాట**

**- అలంకారప్రాయంగా కొనుగోలు కేంద్రాలు**

**- ఆర్భాటంగా ప్రారంభించి వారాల గడుస్తున్న సాగని కాటాలు**

**- నూటికి ఎనభై కేంద్రాలకు నేటికి గోనె సంచులు లేవు**

**- ఒక్క కొనుగోలు కేంద్రానికి కూడా మిల్లును కేటాయించలేదు**

**పెనుబల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**



మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆరంభశూరత్వంగానే మిగిలిపోయాయి. కొనుగోలు కేంద్రాలు అధికారికంగా ప్రారంభించి రెండు వారాలు గడుస్తున్నా మండల పరిధిలో కనీసం ఒక క్వింటా ధాన్యం కూడా కాటాలు జరగలేదు. మండలంలో ఐకెపి ద్వారా 31 కొనుగోలు కేంద్రాలు ఉండగా, డిసిసిబి ద్వారా 6 కేంద్రాలు డిసిఎంఎస్ ద్వారా ఒక కొనుగోలు కేంద్రం మొత్తం 38 కొనుగోలు కేంద్రాలు ఉండగా నేటికీ ఒక్క కొనుగోలు కేంద్రంలో కూడా ధాన్యం కాటాలు జరగలేదు. సుమారు 20 కొనుగోలు కేంద్రాలకు నేటికీ బస్తాలు చేరలేదు. రైతులు వరి కోతలు పూర్తి చేసుకుని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు చేర్చి 20 రోజులు గడుస్తున్నా కాటాలు మాత్రం జరగడం లేదు. ప్రభుత్వం దాన్యం కొంటుందని ఆశతో పచ్చిధాన్యాన్ని అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసి వారం పది రోజులుగా ధాన్యాన్ని ఎండబెట్టి రాశులుగా పోసి ఖాటాలాకోసం ఎదురుచూడడం రైతుల వంతు అవుతుంది. గత సంవత్సరం రబీలో ఏప్రిల్ 20 కల్లా కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు లక్ష బస్తాలకు పైగా కాటాలు వేయడం జరిగింది. గత సంవత్సరంతో పోలిస్తే రబీ వరి సాగు ఈ సంవత్సరం15నుండి20 రోజులు ముందుగానే నాట్లు పూర్తవడం, వరి కోతలు పూర్తవడం జరిగింది . అయినప్పటికీ అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలు తెరవడంలో, తెరిచిన కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనడంలో నిమ్మకు నీరెత్తినట్టు చోద్యం చూస్తూ మీనమేషాలు లెక్కపెడుతూ కాలం గడుపుతుంది. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో దాన్యం దళారుల పాలై కొనుగోలు కేంద్రాల్లో దాన్యం లేని పరిస్థితి. మండల పరిధిలోని కుప్పెనకుంట్ల, కే.ఏం.బంజర్, తెలగవరం, గణేషన్ పాడు గ్రామాల్లో వరి కోతలు పూర్తి అయి దాన్యాన్ని దళారులకు అమ్ముకొని వచ్చిన కాడికి సొమ్ము చేసుకున్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం తీరుతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వలన మండల రైతాంగం కోట్లాది రూపాయలు నష్టపోయారు. కొనుగోలు కేంద్రాల్లో రాశులుగా పోస్తున్న ధాన్యం అకాల వర్షాలతో ఎప్పుడు తడిసి ముద్ద అవుతాయో అని రైతులు బిక్కుబిక్కుమంటూ కొనుగోలు కేంద్రాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం దాన్ని కొనుగోలు ప్రారంభించకపోవడంతో దళారులు, ఏకమై వారు ఆడింది ఆటగా పాడింది పాటగా సాగుతుంది. దళారులు క్వింటా ధాన్యాన్ని సుమారు 1900 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు దీంతో రైతులు క్వింటాకు 350 రూపాయలు నష్టపోవాల్సి వస్తుంది. ఇలా మండలంలో ఉన్నవేలాది మంది రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన తమ కష్టార్జితం దాళారుల పాలయ్యింది. ప్రభుత్వం అధికార యంత్రాంగం ఇకనైనా మేల్కొని కాటాల కోసం ఎదురుచూస్తున్న రైతాంగం ధాన్యాన్ని కాటాలు వేసి ఆదుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు.



# మొక్కజొన్న కొనే దిక్కులేరా..?

పెట్రేగిపోతున్న దళారులు

కొనుగోలులో దళారులు నిలువు దోపిడీ

క్వింటాకు 500 నుంచి 700 వరకు

దోచుకుంటున్న వైనం

అన్నదాత కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయి

పెట్టుబడులు రాక అప్పుల్లో రైతన్నలు

ఇదే అదునుగా భావించిన దళారులు

అందిన కాడికి దోచుకుంటున్న దుస్థితి

కనికరించని పాలకులు, ప్రభుత్వ అధికారులు

రామాపురంలో అల్లాడుతున్న మొక్కజొన్న రైతులు

పట్టించుకోవాలంటూ రైతన్నల విజ్ఞప్తి





**బోనకల్, ప్రభాతవార్త**

ఆరుగాలాం శ్రమించి పండించిన పంట చేతికి వచ్చి అమ్ముకునే సమయానికి దళారులు దోచుకోవడం రైతులు ఇంట కన్నీళ్లు మిగులుతున్నాయి ఒకపక్క ప్రకృతి కన్నెర్ర చేస్తే మరోవక్క పండించిన పంటకి మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయక ... నానా అవస్థలు పడుతున్నటువంటి దుస్థితి మండల పరిధిలోని రామాపురం రైతన్నల తీవ్ర ఆవేదన గురవుతున్న పరిస్థితి దాపురించింది మండలంలోని చుట్టు పరిసర ప్రాంతాల్లో మార్కెఫెడ్ ద్వారా ప్రభుత్వం మొక్కజొన్న లు 2400 రూపాయలకు కొనుగోలు చేస్తున్న గాని రామాపురంలో మొక్కజొన్న లు కొనే దిక్కు లేకపోవటం రైతులకు కళ్ళల్లో కన్నీళ్లు మిగులుతున్నాయి లక్షల్లో పెట్టుబడి పెట్టి అకాల వర్ష ప్రభావం వల్ల సరైన దిగుబడి రాకపోగా మిగిలి వచ్చిన పంట ను సరైన ధర కు అమ్ముకోలేక అప్పులు ఊబిలో కూరుకుపోతున్న రైతన్న దుస్థితి చూస్తుంటే ఎవరైనా కన్నీళ్లు పెట్టాల్సిందే ప్రభుత్వ పాలకులు మార్కెఫెడ్ ద్వారా చివర గింజల వరకు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసిన ప్పటికీ ఇక్కడ మాత్రం ఇంతవరకు మార్కెఫెడ్ ఊసే లేకపోవడం పలువురు రైతన్నరు మండిపడుతున్నారు.

అత్యధికంగా రామాపురం గ్రామంలో సుమారు వెయ్యి ఎకరాలు పైగా మొక్కజొన్న రైతులు ఈ రబీ సీజన్లో మొక్కజొన్నలు పంట పండిచారు ఈమధ్య అకాల వర్షానికి అనేక ఎకరాల మొక్కజొన్న నేల మట్టం కావడం తీవ్ర పంట నష్టం జరిగినప్పటికీ చివరికి మిగిలిన గింజను అమ్ముకుందామన్న గాని కనీసం కొనేవారు లేక దళారులు ఇష్టారాజ్యంగా క్వింటా1700 వరకు మాత్రమే కొనుగోలు చేస్తామని అట్టి కింటా ధర కు అమ్మితే అమ్మండి లేకపోతే లేదనీ బీస్మించుకోవడంతో చేసేది ఏమీ లేక వాళ్ళకే అమ్ముకునే పరిస్థితి దాపురించిందనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదే కింటా 1700కు అమ్ముకుంటే కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రావని ఈ అప్పులుపాలై ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు రామాపురం మొక్కజొన్న రైతుల పై ఇప్పటికైనా పాలకవర్గాలు ప్రభుత్వాలు స్పందించి రామాపురంలో వెంటనే మార్కెఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని గ్రామాల రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు

**పెట్టుబడులు రాక అప్పుల పాలయ్యాం....మేకల రామకృష్ణ 12 ఎకరాల మొక్కజొన్న రైతు రామాపురం**

ఈ రబీ సీజన్లో 12 ఎకరాల వరకు మొక్కజొన్న పంట సాగు చేశామని ఈ 12 ఎకరాలకు సుమారు 9 లక్షల పైగా పెట్టుబడి పెట్టడం జరిగిందని ఇప్పుడు వచ్చినటువంటి పంట దిగుబడి చూస్తే కనీసం పెట్టిన పెట్టుబడులు వడ్డీలు కూడా రాక అప్పుల పాలు అవుతున్నామని అమ్ముకుందామంటే దళారులు అడ్డంగా అడుగుతున్నారని రైతు మేకల రామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**ప్రభుత్వ లు అందుకోవాలి..టేకుమట్ల బసవ పది ఎకరాల మొక్కజొన్న రైతు రామాపురం**

ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయకపోవటం వల్ల లక్షల్లో నష్ట పోతున్నామని తద్వారా వెంటనే మార్కెఫెడ్ కేంద్రాన్ని రామాపురంలో ఏర్పాటు చేసి మొక్కజొన్న కొనుగోలు చేసి ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు



# అజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన కేసీఆర్,కేటీఆర్

**కుమారుడుతో కలిసి కెసిఆర్,కేటీఆర్ లను ని కలిసిన మాజీ మంత్రి పువ్వాడ..**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**



మాజీ మంత్రి, పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం తన జన్మదినం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ ని,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి కేసీఆర్ కేటీఆర్ ల ఆశీస్సులు పొందారు.అజయ్ కి వారు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ వారికి ధన్యవాదములు తెలిపారు.తనతో పాటు తనయుడు నయన్ రాజ్ పాల్గొన్నారు.

# “టివిసి” ఏర్పాటు తర్వాతే మార్కెట్ వసూళ్ళు

శాస్త్రీయ అధ్యయనం ద్వారా తదుపరి చర్యలు

అప్పటిదాకా వేలం ప్రక్రియ పెండింగ్

చట్టపరిధిలోనే సుపరిపాలన

నిధుల కోసం నిరంతరాన్వేషణ

త్వరలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనానికి పునాదులు

ప్రభాతవార్తతో జూపల్లి

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

మూణ్ణాలుగు రోజులుగా అశ్వారావుపేట మున్సిపాలిటీలో రావణకాష్ఠమై రగులుతున్న “మార్కెట్ వేలం” సంక్షోభానికి ఎట్టకేలకు తెరపడింది. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జూపల్లి రమేష్ స్పందించారు. దీన్లో ఇంత లోతైన అంశాలున్నాయని భావించకపోవడం.,అందునా కేవలం నగర్‌పాలక ఆర్థిక అవసరాలకు చన్నీళ్ళకు వేణ్ణీళ్ళనే కోణంలోనే ఆలోచించడం వల్ల మాత్రమే తాజా “ఆక్షన్” ని అనుమతించామని.,ఐతే ప్రజల నుంచి వస్తున్న అనేక విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని మొన్నటి టెండర్‌ని ప్రస్తుతానికి నిలిపి వేస్తున్నామని ఆయన ఆదివారం ప్రభాతవార్తకు స్పష్టం చేశారు.



స్ట్రీట్ వెండర్స్ లేదా హాకర్స్ సంక్షేమం కోసం భారత ప్రభుత్వం, ఉన్నత న్యాయ స్థానాలు అందించిన నియమ నిబంధనలకనుగుణంగా ముందుగా టౌన్ వెండర్స్ కమిటి (టివిసి) ఏర్పాటుకు సన్నద్ధమవుతామని రమేష్ చెప్పారు. చట్టం నిర్దేశించినట్లుగా కమీషనర్ లేదా అర్బన్ లోకల్‌బాడీ సీఈఓ నేతృత్వాన లోకల్ అథారిటీ, ప్లానింగ్ అథారిటీ, పోలీస్ అధికారులు, స్ట్రీట్‌వెండర్స్ అసొసియేషన్, రెసిడెంట్ వెల్ఫేర్ అసొసియేషన్, కమ్యూనిటీ బేస్ ఆర్గనైజేషన్స్, సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ (ఎన్‌జిఓ) ల మిళితంతో ఈ టివిసి నిర్మాణం జరుగుతుందన్నారు. “రిస్ట్రిక్షన్ ఫ్రీ వెండింగ్ జోన్స్” “రిస్ట్రిక్టెడ్ వెండింగ్ జోన్స్” అలానే “నో వెండింగ్ జోన్స్” గా స్ట్రీట్ వెండర్స్ మార్కెట్‌ని వర్గీకరించడానికి ఈ కమిటీ సహకరిస్తుందన్నారు. ఇప్పటికే స్ట్రీట్ వెండర్స్ క్యాటగిరి గుర్తింపుకోసం “మెప్మా” రంగంలోకి దిగిందన్నారు. ఏ స్ట్రీట్ వెండర్ ఏ వస్తువులు అమ్ముతున్నాడు.,ఎంత కాలంగా అతను ఎక్కడ స్థిరంగా ఉన్నాడు.,వారి ఆదాయమేమిటి.,అనే అంశాల ఆధారంగా సర్వే ద్వారా ఆ వెండర్ స్టేటస్ ని గుర్తించి, సర్టిఫికెట్లు జారీ చేసి.,ఈ తంతు పూర్తయ్యాకే వారి నుంచి రుసుము ఖరారు చేస్తామని జూపల్లి ధృవీకరించారు. అంతే కాకుండా శాశ్వత మార్కెట్ భవన సముదాయాల నిర్మాణానికి తాను శాయశక్తులా శ్రమిస్తున్నానని, సాధ్యమైనంత త్వరలో ఆ ప్రాంగణం పూర్తయితే అసలు ఈ సమస్యలే ఉత్పన్నం కావని., అప్పటిదాకా అందరూ కాస్త సహకరించాలని కోరారు.

**నిధులకోసం నిరంతరాన్వేషణ**

మున్సిపాలిటీ అవసరాలకు ఉద్దేశించిన అధునాతన కార్యాలయ భవన నిర్మాణ నిధులకోసం తాను శ్రమిస్తున్నానని రమేష్ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఇందుకు అవసరమైన గ్రాంట్ రాగానే భూమిపూజ చేస్తామని.,రింగ్ లో ఈ కట్టడం పట్టణానికే మణిహారమౌతుందని సంబరపడ్డారు. అలానే ఇండోర్ స్టేడియమూ తమ ప్రాధాన్యతాంశమన్నారు. సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతి చివరి దశకు చేరుకున్నదని.,భద్రాచలం రోడ్‌లో డివైడర్ టు డ్రెయిన్ బిటి ఫార్మేషన్, అదేవిధంగా రాజమండ్రి రోడ్‌లోనూ ఇదే అవసరాలకోసం నిధుల సేకరణ పూర్తికాగానే నూరుశాతం పని పూర్తయిపోతుందని.,అలానే విద్యుద్దీపాలను కూడా వెలిగించేస్తామని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూస్తామని, ఇందులో సందేహాలు అవసరం లేదని జూపల్లి రమేష్ భరోసా ఇచ్చారు.